# అధ్యాయము 10

# ప్రవర్తన మరియు మనస్సాక్షి

అబద్ధ దేవుళ్ళకు విగ్రహాలయందు అర్పింబడిన మాంసమును తినే విషయంలో వాదించువారికి పౌలు రెండు విధాలుగా సమాధానమిచ్చాడు. (1) జ్ఞానమును గూర్చిన తెలివైన నిర్వచనాలు మరియు అప్పీలు స్వంత జ్ఞానముతో చేసే పనులను మార్చలేవు. ఎలాంటి సహేతుబద్ధమైన నిర్వచన్నానిచ్చినా, విగ్రహాలయమందు విగ్రహములకర్పించబడిన మాంసమును తినుట, భోజనముతో సంబంధమున్న ఆహార వ్యవహారాలలో పాలుపొందుట అబద్ధ దేవుళ్ళను ఆరాధించుటయే. అలాంటి విషయాలు క్రీస్తుకు విధేయత చూపుటతో అననుకూలంగా ఉన్నాయి. (2) ఒక వేళ మానసిక సిద్ధపాటులో జ్ఞానవంతులైనవారిని విగ్రహారాధన నుండి తప్పిస్తుందనుకున్నా, బలహీన క్రైస్తవులు వారు చేసిన వ్యత్యాసాలను చేయలేరు. బలహీనుడు క్రైస్తవులలో ఉన్న వేషధారణను సహించలేడు. గనుక క్రీస్తును విడిచి పెట్టవచ్చును లేదా జ్ఞానయుక్తమైన వాళ్ళు భోజనములో పాలుపొందుట తమ హక్కుగా పేర్కొన్నారు కాని పరిజ్ఞానం యొక్క మానసిక రిజర్వేషన్లు లేకుండానే వారు అదే భోజనంలో పాల్గొంటారు. జ్ఞానము కలవారమని చెప్పుకుంటున్న వారు విశ్వాసములో బలహీనులు పాపము చేయుటకు దోహదమగుచున్నారు.

ఒక వేళ వారే సరియైతే, జ్ఞానముగల వారు విగ్రహాలయమందు భోజనం చేయుట మానాలి. స్వాతంత్ర్యము హక్కులకంటే బలహీన సహోదరుల ఆత్మలు ఎంతో ప్రాముఖ్యం. 9వ అధ్యాయములో అపొస్తలుడు తనను తానే మాదిరిగా చూపాడు. సువార్త నిమిత్తం వారు ఆర్థిక సహాయాన్ని పొందే అధికారాన్ని విడిచి పెట్టినందువలన జ్ఞానముగల క్రైస్తవులు విగ్రహారాధనలో పాలుపొందుటకు తమకు గల స్వాతంత్ర్యమును వదులుకోవాలి. ఈ విషయాన్ని చెప్పిన తరువాత, పౌలు తాను మొదట చెప్పినవాటిని, అనగా మానసిక సిద్ధపాటుతో నిమిత్తం లేకుండా జ్ఞానముగల వారు విగ్రహారాధన యొక్క అపరాధ భావనలో ఉన్న విషయాన్నికి వస్తున్నాడు. 8వ అధ్యాయములో చర్చనీయాంశాలే 10వ అధ్యాయములో చెప్పబడినవి. విశ్వాసమందు బలహీనులపై చూపు దాని వ్యతిరేక ప్రభావాలను ప్రక్కన బెట్టి క్రైస్తవులు విగ్రహారాధన ఆచారాలలో పాలుపొంది పాపము చేశారు.

## "ఇశ్రాయేలు గుర్తు చేసి కొనుచుము" (10:1-5)

**1సహోదరులారా, ఈ సంగతి మీకు తెలియకుండుట నాకిష్టములేదు. అదేదనగా,**

**మన పితరులందరు మేఘము క్రింద నుండిరి. వారందరును సముద్రములో నడిచిపోయిరి. [2]అందరును మోషేను బట్టి మేఘములోను, సముద్రములోను బాప్తిస్మము పొందిరి. [3]అందరు ఆత్మసంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి. [4]అందరు ఆత్మసంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మసంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే. [5]అయితే వారిలో ఎక్కువ మంది దేవుని కిష్టులుగా ఉండకపోయిరి గనుక అరణ్యములో సంహరింపబడిరి.**

**వచనములు 1, 2.** రోమా ప్రపంచంలోని వ్యాపార కేంద్రాలన్నీటిలో చెదిరిపోయిన యూదులు యూదేతరులతో ఎలా కలిసి ఉండాలనే దాని గురించి భిన్నాభిప్రాయాలను కలిగి వున్నారు. కొందరు అన్యదేవుళ్ళ సంస్కృతి మధ్యలో తమ నివాసాల నేర్పురచుకొని యితరుల కంటె ఎక్కువగా కలిసిపోయి వ్యాపారవేత్తలుగా, నైపుణ్యముగల చేతి పనివారిగా అభివృద్ధి చెందారు. కాలము గడిచే కొద్దీ ఈ యూదా వ్యాపారులు మరియు చేతిపనులవారు తమ వ్యాపారలక్ష్యాలను సాధించుటకు అనుకూలమైన ఆచారాలను స్వీకరించారు. పౌలు కొరింథుకు రాకముందే యూదులు చాలా సంవత్సరముల నుండి గ్రీకు దేవాలయములో కలుసుకొనే వ్యాపార సమాజములో సభ్యులుగా వున్నారు. వారు తోటి కళాకారులతో కలిసి నియమ నిబంధనలను మరియు ఆర్థిక స్థితిగతులను గురించి చర్చించుకొనేవారు. అన్యదేవతాలయములలోని బహిరంగ భోజనశాలలో కలుసుకొనుటలో తమ అవసరత గురించి హేతుబద్దీకరించి నచ్చ చెప్పేవారు. బహుశా పౌలు ఈ సహృదయుతో కూడిన వ్యాపారులను చూసి యుంటాడు. వీరు యితరుల కంటె ఎక్కువగా సువార్తకు స్పందిస్తారు. కాని వారిలో కొందరు క్రైస్తవులుగా మారినపుడు ఈ భోజనలలో పాల్గొనడాన్ని కొనసాగిస్తునే యున్నారు.

విగ్రహాలయమందు భోజనము చేసే స్వాతంత్రముందని చేప్పే యూదా క్రైస్తవులు రెండు కారణాలను బట్టి సంఘాలలోనే గౌరవించబడేవారు. మొదటిది యూదులుగా అన్యజనులలోని క్రైస్తవుల కంటె వారికే ఎక్కువగా మోషే ధర్మశాస్త్ర జ్ఞానము కలదు. రెండవది, ధనికులైన వ్యాపారులుగా సంఘ కూడిక స్థలాలుగా తమ గృహాలను యివ్వడానికి యిష్టపడుతుండేవారు. మరియు సంఘ అవసరతలలో తోడ్పడుతూ వుండేవారు. **మన పితరులందరు మేఘము క్రింద నుండిరి . . . సముద్రములో నడిచిపోయిరి** అని పౌలు వ్రాసినపుడు క్రైస్తవులుగా మారిన యూదా గోత్రికులతో తన్నుతాను ఐక్యపరుచుకుంటున్నాడు (రోమా. 9:3 చూడుము). “మన” అనే బహువచన సర్వనామము కొరింథులో వున్న యూదా క్రైస్తవులను మరియు పౌలును కలుపుతుంది. 9:9లో ధర్మశాస్త్రము నుండి పౌలు చూపిన ఉదాహరణ అన్యులకంటే యూదులలో నుండియే మార్పు చెందిన వారిని ఎక్కువ ప్రోద్బలము చేస్తున్నట్లుగా వుంది.

Carl Hollidayఈ విషయాన్ని చెప్పాడు, “దేవుని యెదుట తమకున్న హోదా కొన్ని పరాధీనము చేయవల్లకాని శాశ్వతమైన హక్కులను హామీగా యిస్తుందని ఊహించారు; అవి అభేద్యమైనవని కూడా వారు ఊహించారు.”[1] ప్రాచీన ఇశ్రాయేలు తన కిష్టమైన హూద వలన కలిగిన సంతృప్తికి ఆకర్షితులైనారని సూచిస్తూ, అపొస్తలుడు

కొరింథులోని యూదులను గురించి ప్రస్తావించాడని స్పష్టపరచుటలో Holladay విఫలమయ్యాడు. ఇశ్రాయేలీయు ఎర్ర సముద్రము దాటునప్పుడు నీళ్ళలో నడిచిరి అనునది పౌలు వాదనకు ప్రాముఖ్యమైనది (నిర్గమ. 14:21, 22). దేవుని ప్రజలను ఐగుప్తు సేన నుండి వేరుపరిచిన మేఘము వారికి పైగా నిలిచివుంది. యిరువైపుల నీరు గోడలుగా నిలిచిపోయింది.

ప్రజలు ఐగుప్తు బానిసత్వమును దాటి సీనాయి అరణ్యములోని స్వాతంత్ర్యములోనికి వచ్చిన క్షణము ఇశ్రాయేలీయులు దేవునిచే ఏర్పరచబడినారని సంక్షిప్తంగా చెప్పవచ్చును. ఒక క్రొత్త దేశము ఫరో పర్యవేక్షణ నుండి తన సేవకుడైన మోషే ద్వారా దేవుని పర్యవేక్షణ క్రిందికి వచ్చింది. పాపబానిసత్వము నుండి క్రీస్తు లోనికి విడుదల పొందడాన్ని ఇశ్రాయేలీయుల ఉద్యమంతో పోల్చాలని పౌలు ఉద్దేశించడం ఎంత వరకు సరియైనదో తెలియదు. కాని ఎర్రసముద్రమును దాటడం మాత్రమే ఇశ్రాయేలీయులకు ముఖ్యమైనదని అతడు గ్రహించినాడు. సముద్రమును దాటుటతో ఇశ్రాయేలీయుల హోదా దేవుని సహాయంతో మార్పు చెందినట్లు బాప్తిస్మము కూడ విశ్వాసులను, అవిశ్వాసులను వేరు చేయు గీత వంటిది. దేవుని సేవకుడైన మోషే ధర్మశాస్త్రమును యిచ్చాడు, కాబట్టి ఇశ్రాయేలీయులు అతనికి బాధ్యులు. ఇశ్రాయేలీయులలోని ప్రధాన సంఘటనలు క్రీస్తు బోధలకు ఛాయగా కన్పిస్తున్నాయి. జాతి **మోషేను బట్టి మేఘములోను, సముద్రములోను బాప్తిస్మము పొందిరి** అని పౌలు చెప్పాడు.

నాలుగు వచనాలలో అయిదుసార్లు, ఎర్ర సముద్రంలో ఏమి జరిగిందో అందులో **అందరు** (*πάντες, pantes*) పంచుకున్నారని పౌలు నొక్కి చెప్పారు. ఈ సంఘటనలు దేవుడు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకున్నాడన్న విషయాన్ని గట్టిగా చెబుతున్నాయి. తదుపరి సంఘటనల ద్వారా, పౌలు వాదిస్తూ, ఇశ్రాయేలు సంతృప్తి చెందినదని వివరించాడు. విగ్రహారాధికులతో కలిసి భోజనం చేసే కొరింథీలోని క్రైస్తవులు అరణ్యములో ఇశ్రాయేలీయులు ఎలాంటి తీర్పును పొందారో అలాగే క్రీస్తు శరీరమునకు శ్రమను తెచ్చుకున్నారు.

**వచనము 3.** తమ జీవితాలలో దేవుడు తన్నుతాను ప్రత్యక్షపరుచుకొనుటకు రెండు విధానాలను గుర్తించినాడని కొరింథీలోని క్రైస్తవులకు తెలుసు. విశ్వాసముతో సంబంధము కలిగిన బాప్తిస్మము మరియు లోతైన పశ్చాతపము, దేవుడు తన కుమారుని బలియాగం ద్వారా కృపలో అనుగ్రహించే పాపక్షమాపణకు దారితీస్తాయి. మోషేను బట్టి బాప్తిస్మము పొందినపుడు ఇశ్రాయేలీయులు దేవునితో జీవితాన్ని ప్రారంభించారు. పశ్చాత్తాపకులైన విశ్వాసులు పాప క్షమాపణ నిమిత్తం నీటిలో మునిగిన్నప్పుడు కొరింథీలోని క్రైస్తవులకు దేవునితో జీవితం ప్రారంభమైంది (అపొ. 2:38; 22:16). బాప్తిస్మము ద్వారా దేవుడు రక్షించడానికి పని చేసాడు.

బాప్తిస్మముతో పాటు, ప్రభువు భోజన సంస్కారమును దేవుడు సంఘమునకిచ్చాడు. దీని ద్వారా క్రైస్తవులకు విశ్వాసమును బట్టి జీవించే శక్తిని దేవుడు యిచ్చాడు. ఇశ్రాయేలీయులు అరణ్యములో బాప్తిస్మము యొక్క సాదృశ్యమును రుచిచూసినట్లు ప్రభువు భోజన సంస్కార సాదృశ్యమును కూడా వారు గ్రహించినారు.

ఎర్రసముద్రమును దాటిన వారందరు **ఆత్మసంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి** అని పౌలు వ్రాస్తున్నాడు. ఇశ్రాయేలీయులు మన్నాచే పోషించబడినారు (నిర్గమ. 16:4, 31). దేవుడు బండలోని నుండి తెప్పించిన నీటిని త్రాగారు (నిర్గమ. 17:6). అదే విధంగా సహవాసములో విశ్వాసులను బంధించే ఆత్మసంబంధమైన ఆహారపానీయం ద్వారా వారు సిలువను దాని అర్థాన్ని ప్రతిబింబిస్తునప్పుడు దేవుడు తన సంఘమును పోషిస్తున్నాడని పౌలు సూచించాడు. యోహాను 6:31-51లో, యేసు అరణ్యములోని మన్నాను గుర్తు చేసాడు. ఆ భాగములో ఆయన అర్థమేమంటే, ఆయన ప్రభువు భోజన సంస్కారమును గుర్తు చేసాడు. మన్నా యేసుక్రీసుకు ఛాయ, ముంగుర్తు. యోహాను 6:35లో యేసు ఇట్లనెను, "జీవాహారము నేనే; నాయొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు."

**వచనము 4.** 10:3, 4లో పౌలు మూడు సార్లు **ఆత్మసంబంధమైన** (πνευματικός, *pneumatikos*) అను మాటనుపయోడించినాడు. ఇశ్రాయేలీయులు "ఆత్మసంబంధమైన ఆహారమును" భుజించిరి మరియు "ఆత్మసంబంధమైన" **పానీయమును పానము చేసిరి.** వారిని వెంబడించిన బండ "ఆత్మసంబంధమైనది." విశేషణం ద్వారా అపొస్తలుని అర్థం ఏమిటో స్పష్టంగా తెలియదు. క్రైస్తవులు "ఆత్మసంబంధమైన" మందిరముగా కట్టబడుచున్నారు. అక్షరార్థముగా జంతువులను వధించకుండ "ఆత్మసంబంధమైన" బలులర్పిస్తున్నారు (1 పేతురు 2:5).

పౌలు తన యితర పత్రికలన్నింటి కంటె ఎక్కువగా 1 కొరింథీయులలో "ఆత్మ సంబంధమైన" విషయాలను ఎక్కువగా గుర్తించాడు. ప్రజల గురించి "ఆధ్యాత్మీకంగా" (2:15), అతడు పట్టణములోని (9:11) విశ్వాసుల మధ్య చేసిన తన బోధలు మరియు సేవతో పాటు ప్రజలను "ఆత్మసంబంధమైనవారు" అని పిలిచాడు. కొరింథీయులు ఆత్మసంబంధమైన వరములను కలిగివున్నారు (12:1; 14:1). రాబోయే యుగములో వారు ఆత్మసంబంధమైన శరీరములు కలిగివుంటారని వారు ముందుగానే తెలుసుకున్నారు (15:44, 46) దేవుని ఉపదేశాలను విన్నపుడు అది ఏదో కొంత "ఆత్మసంబంధమైనది" అయివుంటుందని అపొస్తలుడు గ్రహించినాడు. ఆహారము, పానీయములు మరియు అరణ్యములో ఇశ్రాయేలీయులను వెంబడించిన బండ సాధారణమైన సాదృశ్యలు కావు. అవి యివ్వబడిన విధానము మరియు అవి నెరవేర్చిన ఉద్దేశాలు దైవిక ప్రణాళికలోనికి సరిపోయినవి. ఏమైతేనేమి పౌలు అప్పుడప్పుడు "ఆత్మ సంబంధమైన" అను మాటను పేతురు ఉపయోగించినట్లు అక్షరార్థము కానిది అన్న అర్థంలో ఉపయోగించాడు. 15:39-50లో చెప్పబడిన ఆత్మసంబంధమైన శరీరము అక్షరార్థము కానిది, అనగా అది రక్తమాంసమాలు గలది కాదు (15:50). అరణ్యములో ఇశ్రాయేలీయులను వెంబడించిన ఆత్మసంబంధమైన బండ అక్షరార్థమైన బండ కాదు.

పౌలు "ఆత్మసంబంధమైన ఆహారము" మరియు "ఆత్మ సంబంధమైన పానము"తో ఆపినట్లయితే మనము దానిని ఆపకుండ చదివియుండే వాళ్ళము కాని అతడు **ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మసంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే** అని చెప్పాడు. అతడు ఈ వాక్యములో వ్యక్తిత్వము కన్పించని బైబిలు వ్యాఖ్యాన పద్ధతిని ఉపయోగించినాడు. పౌలు పాత నిబంధనను రూపకాలంకారములో

వివరించుచున్నాడా? లేక ఒక వేళ సాదృశ్యగా వివరించుచున్నాడా? అరణ్యములో ఇశ్రాయేలీయులను వెంబడించిన బండ గురించి పాత నిబంధన ఏమీ చెప్పదు. అపొస్తలుడు ఇంత గట్టిగా చెప్పడానికి ఆధారమేమిటి? ఎందుకు అతడు "ఆ బండ క్రీస్తే" అని చెప్పాడు.

దేవుడు తన ధృఢ చిత్తమును బట్టి ఇశ్రాయేలీయులకిచ్చిన బండకు సంబంధించిన ప్రతిమల గూర్చి దేవుడు వారి ప్రయాణ ఆరంభములో మరలా ముగింపు దగ్గరలో బండ నుండి నీళ్ళు రప్పించాడు (నిర్గమ. 17:6; సంఖ్యా. 20:8) వంటి కొన్ని సాధ్యమయ్యే అంశాలను David E. Garland చూపించాడు.[2] దేవుడు ఆ సంవత్సరములన్నిటిలోను జోక్యము చేసుకుంటూ తన ప్రజలతో ఉంటూ వారి అవసరాలు తీర్చాడు. అలంకారికంగా దేవుడే ఆ బండ అని పౌలు చెప్పియుండవచ్చును (ద్వితీ. 32:4). ఆ బండయే నలుది సంవత్సరములు వారిని వెంబడించి ప్రజల అవసరాలు తీర్చింది. యేసు దేవుడని (దైవమని) పౌలు మరియు క్రొత్త నిబంధన క్రైస్తవులు అర్థము చేసుకున్నారు. పాత నిబంధనలో దేవుడు చేసిన వాటన్నిటిలో క్రీస్తు కూడా ఆ పనుల్లో ఉన్నాడు. యోహాను తన సువార్తను ప్రారంబిస్తూ ఆది నుండి దేవునితో ఉన్నవానిగా దైవమైన యేసుని గుర్తించాడు (యోహాను 1:1). దేవుడు ఇశ్రాయేలీయులను వెంబడించిన బండ అని గుర్తించితే, యేసు – దేవుడైయున్నవాడు - కూడా అలాగే అరణ్యములో ఇశ్రాయేలీయులను వెంబడించిన బండయైయున్నాడు. పాతనిబంధన దృష్టాంతములు మరియు యేసు యొక్క వ్యక్తిత్వమును ఎరిగిన పౌలు ఈ విధమైన ముగింపులను చెప్పాడు.

**వచనము 5.** ఇశ్రాయేలీయులు దేవుని యొద్దనుండి గొప్ప ఆశీర్వాదాలు పొందుకున్నారు. ఆయన వారిని తన ప్రజలుగా ఏర్పరుచుకున్నారు, ఎర్రసముద్రములో బాప్తిస్మమను సాదృశ్యమును అనుభవించారు. దేవుడు వారికి ఆత్మ సంబంధమైన ఆహారమును పానమును యిచ్చారు అయినప్పటికి వారు ఆయన యొద్దనుండి ప్రక్కకు మళ్ళారు. అందుచేతనే విపత్తు వారికి సంభవించినది: **అరణ్యములో** వారు **సంహరింపబడిరి.** విగ్రహారాధన మరియు ఇశ్రాయేలీయులపైకి వచ్చిన శిక్ష కొరింధీయులకు హెచ్చరికగా వాడబడినవి. అన్యదేవతాచారాలలో పాల్గొంటు రాజీపడే క్రైస్తవులను దేవుడు ఇశ్రాయేలీయులను నశింపజేసినట్లు తనలో నుండి దూరము చేస్తాడు. ఈ విషయంలో ఇశ్రాయేలు ప్రధాన ఉదాహరణగా పనిచేసింది.

యితర అసాధారణమైన పరిస్థితులని పేర్కొని, విగ్రహారాధనను లేదా ఏ పాపమునైనను మినహాయించ వీలుకాదు. ఒక దొంగ, ఒక వ్యభిచారి, లేక ఒక అబద్ధికుడు తన విషయములోని పాపమును గురించి అర్థము చేసుకోగలమని మనవి చేయవచ్చు. క్షమింపదగినదనే ఆలోచన ఉండదు - జ్ఞానము, ప్రేమ, లేక అవసరమును - బట్టి పాప క్రియను అంగీకరింపదగినదిగా చేయనేరదు. ఇశ్రాయేలీయులు అరణ్యములో విగ్రహాల వైపుకు మళ్లినపుడు క్రైస్తవులు విగ్రహలయాలలో భోజనం చేసేదాని కంటె ఎక్కువగా దేవునికి ఎదురు తిరిగారని చెప్పుటకు యేసు ఇశ్రాయేలీయులను సూచించలేదు. ఏ హేతుబద్ధీకరణయైనా లేదా జ్ఞానోదయమైనా ఈ విగ్రహారాధన ఆచారమును అనగా అలాంటి భావాలుగల యితరులలో కలిసి భోజనం చేసే ఆచారణను

ఒక అమాయక భోజనముగా మార్చలేదు.

## మనకు దృష్టాంతములు (10:6-13)

**[6]వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృషాంతములుగా ఉన్నవి.**

**[7]-జనులు తినుట కును త్రాగుటకును కూర్చుండి ఆడుటకు లేచిరి.**

**అని వ్రాయబడునట్లు వారిలో కొందరివలె మీరు విగ్రహారాధికులై యుండకుడి. [8]మరియు వారివలె మనము వ్యభిచరింపక యుందము; వారిలో కొందరు వ్యభిచరించి నందున ఒక్కదినముననే యిరువది మూడువేలమంది కూలిరి. [9]మనము ప్రభువును శోధింపకయుందుము. వారిలో కొందరు శోధించి సర్పముల వలన నశించిరి. [10]మీరు సణుగుగకుండి. వారిలో కొందరు శోధించి సర్పముల వలన నశించిరి. [11]ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను. [12]తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను. [13]సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు మీరు సహింపగలిగేనంతకంటె ఎక్కువగా ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును.**

అపొస్తలుడు ఇశ్రాయేలీయులు ఏ కారణము చేత విగ్రహారాధ్యన లోనికి జారిపోయినారో వివరిస్తున్నాడు. గతములో జరిగిన సంఘటనలు బుద్ధికలుగుటకే అని అతడు రెండు సార్లు తన పాఠకులకు చెబుతున్నాడు. వారు ఆజ్ఞాపూర్వక దృష్టాంతములను చూపించారు (10:6, 11). విగ్రహారధికుల పట్ల ఇతర హెచ్చరికల విషయంలో వలే పౌలు యొక్క హెచ్చరికలలో విభజించబడిన సంఘము యొక్క అంతఃప్రభావం ప్రత్యక్షంగా వ్యక్తమైంది. కొందరు పౌలును మరి కొందరు అపొస్తలులను ఎన్నుకొని మరియొక రకంగా చీలికలను తలంచారు. కొరింథీయులు కొందరు ఆధునిక పరిశీలకులు, పెద్ద మతాలో పాల్గొనేవారు. వారు వివిధ రకాలుగా ఆస్థి, రాజకీయం, విద్యలలో ఉన్నవారు. ఎక్కువ మంది జాతీయ యూదులు. మరింత వినయపూర్వకమైన మూలానికి చెందిన అన్యజనాంగమువారు ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణములోని తాత్కాలిక నివాస స్థలం చెదిరినట్లు తెలిసికొనియుండవచ్చు. కాని పౌలు ఆ సంఘటనతో సంబంధము కలిగివున్నాడు. ఎందుకంటే అది యూదులకు జరిగినది గనుక. కొరింథీలో సంఘ నాయకత్వము యూదుల చేతుల్లోనే వుంది. యూదులుగా వారు ఆ నగర నాగరికతకు అనుకూలంగా మారిపోయారు. క్రైస్తవులుగా మారడము అంటే దేవుళ్ళతో మరియు ఆ పట్టణ దేవాలయాలలో తమకున్న సంబంధాలను ఏమాత్రం మార్చుకోవలసిన అవసరము లేదని వారు ఊహించుకున్నారు.

**వచనము 6.** ఇశ్రాయేలీయుల విగ్రహరాధన కొరింథీ క్రైస్తవులకు ఒక పాఠము కంటే ఎక్కువైనది. ఇశ్రాయేలీయుల పాపము తత్ఫలితంగా సంభవించిన శ్రమలు రాబోయే

తరాలకు ధృష్టాంతముగా ఉన్నవి. అలాంటి విగ్రహారాధనలు మరలా చేయకుండునట్లు అవి హెచ్చరికలుగా పని చేసాయి.

**ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి** అని అపొస్తలుడు వ్రాస్తున్నాడు. అరణ్యములో దేవుని ప్రజలు ప్రవర్తన మరియు కొరింథీ సంఘములోని వారి ప్రవర్తన దాదాపుగా ఒకే విధముగా లేకపోయినప్పటికీ, ఇశ్రాయేలీయులు అనుభవాన్ని హెచ్చరికలు యివ్వటానికి అపొస్తలుడు దానిని చాలినంతగా తీసుకున్నాడు. వారి విగ్రహారాధన మరియు వారు దేవునికి అవిధేయులైనందు వలన కలిగిన ఫలితాలు ఈ **చెడ్డవాటిలో** వున్నాయి.

**వచనములు 7, 8.** క్రైస్తవులు బాప్తిస్మము మరియు ప్రభువు భోజన సంస్కారము యొక్క ప్రాముఖ్యతను గుర్తించుటలో సహాయపడాటానికి పౌలు పాత నిబంధన సంఘటనలను ఉపయోగించాడు.[3] ఏది ఏమైనప్పటికీ, అతని తక్షణ శ్రద్ధ తన పాఠకులు విగ్రహారాధన యొక్క ప్రమాదమును (8:1 చూడుము) గ్రహిచాలనుకున్నాడు. **వారిలో కొందరివలె మీరు విగ్రహాకాధకులై యుండకుడి** అని వేడుకుంటున్నాడు. అపొస్తలుడు విగ్రహారాధికులలకు εἰδωλολάτραι (*eidōlolatrai*), మరియు εἰδωλόθυτον (*eidōlothuton*; 10:19) లేక ἱερόθυτον (*hierothuton*; 10:28) విగ్రహాలకర్పించేవాటకి మధ్యగల వ్యత్యాసాన్ని చూపాడు. మొదటి పదము ఇశ్రాయేలీయులు లేదా కొరింథీయులు ఎవరైనా సరే విగ్రహారాధన చేయువారు అని అర్థము. ఇతర రెండు పదాలు విగ్రహలకర్పించేవాటి మాంసమును సూచిస్తున్నాయి. మత సంబంధ సేవలకు ఉపయోగించబడినందున కల్మషమై పోయిందని చెప్పడంలేదు. మాంసముతో ఏమి చేసారు అనే దానిని అవి తెలియజేస్తున్నాయి.

విగ్రహారాధన విషయంలో ఇశ్రాయేలీయులు నటించడం లేదు. వారు **తినుటకు . . . త్రాగుటకు కూర్చుండి ఆడుటకును లేచిరి.** దీనికి భిన్నంగా కొరింథీయులు విగ్రహారాధనకు మరియు వారు విగ్రహాల పట్ల చూపే మర్యాదకు మధ్య తేడా చూపించడానికి ప్రయత్నించారు. విగ్రహాలయమందు నమ్మిక యుంచు వారే విగ్రహారాధికులు అని వారు వాధించారు. ఫలితంగా మార్పు యొక్క ఎలాంటి ఆవశ్యకతనైనా సరే వారు తిరస్కరించారు. మారుమనస్సు వారికి దూరమైపోయింది. ఎందుకుకనగా, దేవునికి విరోధముగా చేసిన ఏ తప్పునైనా ఒప్పుకొనుటకు వారు నిరాకరించారు. లేదా వారి జీవితాలలో నుండి ఈ పాపమును తీసివేసికొను ఏ అవసరతనైనా కాదన్నారు.

నిర్గమకాండము 32:6లో పౌలు చూపించిన ఈ భాగము జనుల విగ్రహారాధన గురించి చెబుతూ, అప్పడు "జనులు తినుటకు త్రాగుటకు కూర్చిండి అడుటకు లేచిరి" అని చూపుతుంది. అవి ఐగుప్తీయుల, కనానీయుల లేదా గ్రీకుల దైవములైనా కాకపోయినా విగ్రహారాధన మరియు అనైతికత కలిసేవుంటాయి. మోయాబీయులు, అమ్మోనీయులు, అమ్మోరియులు మరియు ఇతర కనానీయులు తమ దేవుళ్ళుకు భిన్నమైన పేర్లు పెట్టారు. పేర్ల కంటె ఎక్కువగా పూజా పద్ధతులు ఒకే రకంగా ఉంటాయి. ఇశ్రాయేలీయుల చుట్టువున్న దేవుళ్ళ స్వభావరిత్యా ఒకే రకంగా ఉంటారు. అన్యదేవుళ్ళు వర్షమును, ఉరుము మెరుపులు కలిగించే వారు మాత్రమే కాదు గాని

వారే వర్షము, మెరుపై యున్నారని ప్రజలు నమ్మారు. పంటలకోత, పశువుల మరియు గొర్రెల పునరుత్పత్తి దేవుళ్ళు ఇవన్ని ప్రజలు నమ్మకాలలో అల్లుకొనిపోయాయి. అనైతికత మరియు విగ్రహారాధన గ్రీకు పట్టణమైన కొరింథీలో కలిసిసాగినాయి. అవి ఐగుప్తు మరియు కనానులో కూడా వున్నాయి. ఇశ్రాయేలీయులను పరిశుద్ధ ప్రజలుగా గుర్తిస్తూ పర్వతముపై మోషే ధర్మశాస్త్రము తీసుకుంటున్నపుడు కూడా ప్రజలు విగ్రహారాధనలో మునిగి తేలుతున్నారు. అది అనైతికతో కూడిన పని.

అపొస్తలుడు సీనాయి వద్ద విగ్రహారాధన దృశ్యమునుండి కదలినప్పుడు చర్చను కొంత మారుస్తున్నాడు. ఇశ్రాయేలీయులు ఐగుప్తునిండి పారిపోయి వచ్చిన వెంటనే సీనాయి వద్ద విగ్రహారాధన నుండి మోయాబు వద్ద విగ్రహారాధన దృశ్యము వరకు అరణ్య ప్రయాణ ముగింపు వరకు (సంఖ్యా. 25) మార్చాడు. విగ్రహారాధనను బట్టి మరియు ఆ సందర్భము యొక్క అనైతికతను బట్టి దేవుడు తెగులు పంపాడు. 23000[4] ఇశ్రాయేలు **ఒక్క దినమందే** నశించిపోయిరి.

**వచనము 9.** యెహోవాను శోధించుటకను ఇశ్రాయేలీయులు చేసిన దంతా కొరింథీయులు కొందరు యేసు ప్రభువును శోధించే విధానమును పోలివుంది. విగ్రహాలయమందు మాంసము తిన్న క్రైస్తవులు యేసును శోధిస్తున్నట్లే వుంది. అరణ్యములో యేసు శోధకుని ఎదుర్కొన్నపుడు ద్వితీయోపదేశకాండము 6:16ను ఉదాహరించారు. “ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదు” (మత్తయి 4:7). అననీయ సప్పీరాలు “ప్రభువుయొక్క ఆత్మను శోధించుటకు” ఏకీభవించినారు (అపొ. 5:9). అందువలన మరణమునకు గురియైనారు.

ఇశ్రాయేలు చరిత్రలో వారి అనేక తిరుగుబాట్లను పౌలు సూచించాడు. సీనాయి వద్ద ప్రజలు “ఆడుటకు లేచిరి” (నిర్గమ. 32:6). సీనాయి వద్ద, బయాల్పెయోరులో “ఒక్కదినముననే యిరువది మూడువేలమంది కూలిరి” (1 కొరింథీ. 10:8; సంఖ్యా. 25:9 చూడుము). ఇశ్రాయేలీయులలో విశ్వాసము కొరవడి నందున అనేక సందర్భాలలో అది తిరుగుబాటుకు దారి తీసింది. ఇవన్ని విగ్రహారాధనకు చెందినవి కావు. కనానీయుల రాజైన అరాదును ఓడించిన తర్వాత ప్రజలు విరోధముగా మాటలాడిందున **సర్పములచేత నశించిరి** (సంఖ్యా. 21:6 చూడుము). పౌలు కొరింథీలో వున్న తన పాఠకులకు హృదయపూర్వకంగా దేవునికి లోబడమని చెప్పాడు. ఆయనను శోదించడం అంటే నాశనమును ఆహ్వానించడమే.

**వచనము 10.** కొరింథీయులు దేవుని మాత్రమే సేవించడం కాదు. ఆయనకు విరోధముగా సణకూడదు. **సణుగుట** (γογγύζω, *gonguzō*) అనే పదము 1 కొరింథీయులో తప్ప ఎక్కడా ఉపయోగించబడలేదు. ఇశ్రాయేలీయుల అరణ్యములో నిర్విరామంగా సణుగుతూనే ఉన్నారు (నిర్గమ. 15:24; సంఖ్యా. 14:36; 16:41). అలాంటి ఫిర్యాదు చేయు అలవాటు భయాంకరమైనదా? ఇశ్రాయేలు అరణ్యములో చేసిన పాపములన్నిటిలో పాపముల జాబితాలో ఇది తక్కువ ప్రాధాన్యతను కలిగివున్నట్లు తెలుస్తుంది. బహుశా విగ్రహాలయముల వద్ద మాంసము తినాలని కోరేవారు సణిగేవారేనని పౌలు ఈ ప్రస్తావన తెచ్చివుంటాడు. కొరింథీలోని సంఘములోని విభజనకు సంబంధించిన సణుగులు వినియుంటాడు అనేది మరొక సాధ్యత.

అరణ్యములో సణిగినవారు, కొరింథీలో అలా ప్రవర్తించినవారు సంహారకుని చేత నశించుదరని హెచ్చరింపబడుచున్నారు. అపొస్తలుడు ఆ తరువాత "సంహారకుని" గురించి చెప్పలేదు. ఐగుప్తుపైకి దిగివచ్చిన పదియావ తెగులుకు ముందు ఇశ్రాయేలీయులు ద్వారబంధపు పైకమ్మిమీదను రెండు నిలువు కమ్ములమీదను రక్తమును తాకింప వలెనని దేవుడు చెప్పెను. దేవుడు ఐగుప్తులను మొత్తినపుడు ద్వారబంధపు పైకమ్మిమీదను రెండు నిలువు కమ్ములమీదను ఉన్న రక్తమును చూచి (నిర్గమ. 12:23) సంహారకుడు దాటిపోవును. "సంహారకుడు" అనగా ఐగుప్తు పైకి దేవుడు పంపిన తీర్పు యొక్క వ్యక్తీకరణ అని కన్పిస్తుంది. కీర్తనలు 78:49లో ఐగుప్తుపై దేవుని ఉగ్రత తీర్పును "నాశనము చేయు దూతల సేన"తో పోల్చబడింది. పౌలు సంహారకుని దేవునికి వేరైన వ్యక్తిగా సంహారకుని చూడడం లేదు. ఆ పదము దేవుని న్యాయమైన తీర్పు యొక్క వ్యక్తీకరణగా కనబడుతుంది. ఆయన ఆ తీర్పును విగ్రహారాధన, సణుగుడు, వ్యభిచారం, మరియు తిరుగుబాటుకు వ్యతిరేకంగా కుమ్మరించుటకు సిద్ధముగా ఉన్న తీర్పు.

**వచనము 11.** పాత నిబంధన మొదటి బైబిలు, దానిని అన్యులైన క్రైస్తవులకు యూదా విశ్వాసులు పరిచయం చేసారు. క్రైస్తవులకు మాదిరిగా పాతనిబంధనలోని వ్రాయబడిన సంఘటనలను అపొస్తలుడు రెండవసారి సూచించినప్పుడు యూదా లేదా అన్యపాతకుల నుండి ఎలాంటి ఎదిరింపు రాలేదు. ఈ సంఘటనలు క్రైస్తవ విశ్వాసము మరియు ఆచరణ (10:6 చూడుము) కొరకు హెచ్చరికగా వ్రాయబడినవి అని చెప్పాడు.

క్రీస్తు రాకడ వరకు పాతనిబంధన మర్మముగా దాచబడింది. ఇప్పుడు యుగముల అంతమునందు దేవుని ప్రత్యేక్షత యొక్క పూర్తి మేలును సంఘము అనుభవిస్తుంది. యేసు మరియు అపొస్తలుడు లేఖనము యొక్క అర్థమునకు సంబంధించిన గ్రహింపు జ్ఞానమునిచ్చారు. దేవుని ఆశీర్వాదం యొక్క సంపూర్ణత్వం కొరింథీయులకు చెందినది. వారు పొందిన ఆశీర్వాదాలలో దేవుని ఉద్దేశములన్నీ నెరవేర్చబడెను. ఆ ఆశీర్వాదములు గొప్ప బాద్యతతో వస్తున్నాయి.

> క్రీస్తు పునరుత్థానము మరియు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి ప్రస్తుతం పాలించుట వలన క్రైస్తవులు మానవ చరిత్ర యొక్క చివరి కాలాల్లో జీవిస్తున్నారని పౌలు ధృవపరుస్తున్నాడు. ఆ కాలమునకు క్రీస్తు పునరుత్థానం మరియు ఆరోహణము ఒక ప్రక్క, మరియు క్రీస్తు రెండవ రాకడ మరొక ప్రక్క సరిహద్దులుగా నిర్ణయించబడతాయి. మానవాళితో దేవుడు ముందుగా వ్యవహరించినప్పటినుండి, తన సాధారణ బయల్పాటు మరియు అతడు ఎన్నికొన్న ప్రజల ద్వారా యిచ్చిన బయల్పాటు, క్రీస్తు పరిపాలన యుగమును సూచిస్తుంది. మెస్సీయ కాలంలో నివసించేవారికి ఉదేశించుట మరియు బోధించుట పూర్వపు లేఖనములోని వాటి అంతిమ లక్ష్యమైయున్నాయని పౌలు స్థిరపరుస్తున్నాడు.[5]

**వచనము 12. తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకోనవలెను** అని పౌలు చెప్పినపుడు తాను కొందరు విశ్వాసులను గూర్చి చెప్పుచున్నాడనుటలో సందేహం లేదు. స్వపరీక్ష ద్వారా క్రైస్తవులందరు మేలు

పొందుచుండగా అపొస్తులుడు తన సంభాషణ ప్రారంభంలో తన పరిశీలనను గూర్చి పొడిగిస్తున్నాడు: "జ్ఞానము ఉప్పొంగుజేయును కాని ప్రేమ క్షేమాభివృద్ధిని కలుగజేయును" (8:1). విగ్రహాలు వట్టివి అని నమ్మేవారు వాటి విందులో పాల్గొనుటకు ధైర్యము తెచ్చుకొందురు (8:4). వారు దేవుని కృపను నుండి తప్పి పోవుటకు అవకాశముందని చెప్పే హెచ్చిరికలు వారికి అవసరము (గలతీ. 5:4 చూడుము). బాప్తిస్మము పొంది ప్రభువు బల్లలో క్రమముగా పాలుపొందుచున్నాడు గనుక వారు ప్రభువుతో సరిగా నిలుచున్నాము మరియు నిత్యత్వములో భద్రత ఉంది అని అనుకుంటారు. ఇశ్రాయేలీయులు "అరణ్యములో కూలిరి" (1 కొరింథీ. 10:5) అని వారు గుర్తుంచుకోవాలని పౌలు చెప్పాడు. దేవుని యొద్దనుండి వారు పోల్చదగిన ఆశీర్వాదాలు పొందినగాని వారు గుర్తుంచుకోవాలి. విగ్రహాలయాలలోని ఆచారాలలో పాల్గొనువారు తమ రక్షణ విషయాలో ప్రమాదలోపడువారు.

కొరింథీలోని స్వీయ-నమ్మకమైన పండితులైనవారు ఇశ్రాయేలీయులకు సంభవించిన వాటి విషయంలో హెచ్చిరికలు పొందవలసిన అవసరం ఉంది. వారు విగ్రహారాధన విడిచిపెట్టవలసిన వారైయున్నారు. గాని నిరాశ చెందనవసరంలేదు. మానవళిని ఎప్పుడూ భాదించే అవే శారీరక శోధనలకు విరోధముగా పోరాడవలసిన వారైయున్నారు. ఇతరులు పాపమును అధిగమించారు, దేవుని కృపవలన, వారి జీవితములు మార్చబడినవి. కొరింథీయులు కూడా మారగలరు. ఈ విషయంలో అపొస్తలుడు తన అధికారమును స్థిరపర్చాడు. దేవుడు అతని ద్వారా మాట్లాడుచున్నాడు (2:13).

**వచనము 13.** దేవుడు ఇశ్రాయేలీయులను అరణ్యములో పరీక్షించిన తరువాత మోషే వారికి స్పష్టముగా వివరించాడు (ద్వితీ. 8:2, 16). ఈ విధానంలో కొందరు పడిపోయారు, మరికొందరు బలవంతులైనారు వారు సహింపగలిగినంత కంటె ఎక్కువగా దేవుడు వారిని శోధింపనియ్యడన్న నిశ్చయత కొరింథీయులకు అవసరమై యున్నది. వారు విశ్వాసమందు స్థిరులు కావలసిన అవసరత ఉంది. శోధనలు తీవ్రము కావచ్చును కాని దేవుడు తన ప్రజలను రక్షించుటకు సమర్థుడు, ఆయన నమ్మదగినవాడు. దేవుడు కొరింథీలోని తన ప్రజలను ప్రేమించినాడు. ఎలాంటి శోధనలు వచ్చినా వాటిని ఎదిరించే సమర్థులుగా వారిని చేయాలని ఆయన ఆశించాడు. నమ్మకమైన క్రైస్తవులు మునిగిపోయేలా దేవుడు చేయడు. Ben Sirach అనే యూదా పండితుడు క్రీస్తు పుట్టుకకు రెండు వందల సంవత్సరాలకు ముందు జన్మించినాడు, అతడు పరిశీలించినదేమనగా "యెహోవా యందు భయభక్తులు గలవారికి ఏ కీడు సంభవించదు, కాని శోధనలో ఆయన అతని మరల మరల రక్షించును."[6]

## "విగ్రహారాధన నుండి పారిపొండి" (10:14-22)

**[14]కాబట్టి నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి. [15]బుద్ధి మంతులతో మాటలాడినట్లు మీతో మాటాలాడుచున్నాను; నేను చెప్పుసంగతిని మీరు ఆలోచించుడి. [16]మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో**

**పాలు పుచ్చుకొనుటయే గదా? - మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా? [17]మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుటయే గదా? రొట్టె యొక్కటే గనుక అనేకులమై మనము ఒక్క శరీరమైయున్నాము. [18]శరీర ప్రకారమైన ఇశ్రాయేలును చూచుడి. బలి అర్పించిన వాటిని తినువారు బలిపీఠము పాలివారు. కారా? [19]ఇక నేను చెప్పునదేమి? విగ్రహార్పితములో ఎమైనా? ఉన్నదనియైనను విగ్రహములలో ఏమైన ఉన్నదని యైనను చెప్పదనా? [20]లేదు గాని అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు దయ్యములతో పాలివారవుట నా కిష్టములేదు. [21]మీరు ప్రభువు పాత్ర లోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగేవారు. ప్రభువు బల్లమీద ఉన్న దానిలోను దయ్యముల బల్లమీదవున్న దానిలోను కూడ పాలు పొందనెరరు. [22]ప్రభువునకు రోషము పుట్టించెదమా? ఆయన కంటె మనము బలవంతులమా?**

8:1లో ప్రారంభించబడిన చర్చ 10:1-13లో పౌలు యొక్క తర్కముతో ముగించబడింది. విగ్రహాలకర్పించిన మాంసమును తినుటనుండి వారిని పారిపొమ్మని అతడు చెప్పడం లేదు. గాని విగ్రహారాధన నుండియే పారిపొమ్మని చెప్పుచున్నాడు (10:14). పౌలు తరుచుగా తన పాఠకులను "సహోదరులు" అని సంభోదించుచునే 10:14లో "నా ప్రియులారా" అనే ఎక్కువ ఆప్యాయ పదమును ఉపయోగించాడు. వారిని గద్దించడం అతని ఉద్దేశము కాదు గాని, నడిపించడం మరియు తన తోటి క్రైస్తవులను ఆదరించడమే అతని ఉద్దేశము.

**వచనము 14.** వారి యెదుట ఉంచబడిన ఇశ్రాయేలు ఉదాహరణతో సంఘములోని వారు విగ్రహరాధన చేయకూడదని అతడు ఆశించాడు. విగ్రహాలకు అర్పించబడిన మాంసమును తినుట పాపముతో చెలగాటమాడుటయే. విగ్రహాలయందు మాంసమును తినుట సహింపరానిది. క్రీస్తును వెంబడించువారు విగ్రహారధనలా కన్పించే ప్రతి దాని నుండి తమను తాము కాపాడుకోవాలసివుంది (1 యోహాను 5:21 చూడుము). పౌలు యింతకు ముందే 1 కొరింథీయులకు 8లో (10:23-30 మరలా గట్టిగా చెప్పడానికి సిద్ధముగా వున్నాడు) ఏకైక దేవుడు మాత్రమే ఉన్నాడు అనే దేవుని గూర్చిన పునాది సత్యమును ఉద్ఘాటించినాడు. తన ప్రజలు ఆయననే ఆరాధించాలని దేవుడు కోరుచున్నాడు. విగ్రహలకు చేసే ఏ సేవయైన సరే దేవుని మీద తిరుగు బాటు చేయుటయే.

**కాబట్టి** అనునది ఒక బలమైన సముచ్ఛమును అనువదిస్తుంది. పౌలు ఇచ్చిన తార్కిక ఆధారంగా ముగింపు నిస్తున్నట్లు అది సూచిస్తుంది. ఈ పదము యొక్క అర్థమును "ఏ విధంగా చేతనైనా సరే" (διόπερ, *dioper*) పదబంధం సరిగానే అందుకొన్నది. కొరింథీలో జ్ఞానముగలవారు వాటి యొక్క ప్రభువుపు దృష్టిలో ఆ చారాలలో కొన్నింటిని పరిశీలించవలసివుంది. విగ్రహారాధనకు సంబంధించి పౌలు యొక్క తీర్పు యివ్వబడింది: **నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి.** అరణ్యములోని ప్రయాణం నుండి కనానులోని పూజాపద్ధతుల వరకు విగ్రహాలు నిరంతరం ఇశ్రాయేలీయులకు సమస్యగా నున్నవి. దేవుడు తన మహిమను ఎన్నడును

విగ్రహాలతో పంచుకొనడు. రాజీపడుట అనే ప్రశక్తే లేదు. విగ్రహపీఠంపై విగ్రహాలు శక్తిహీనంగా కూర్చున్నవి. దీనికి భిన్నంగా కీర్తన కారుడు ఇలా వ్రాసాడు, "ఆకాశమందును భూమియందును సముద్రములయందును మహాసముద్రములన్నిటి యందును ఆయన తనకిష్టమైనదంతయు జరిగించువాడు" (కీర్తనలు 135:6). పౌలు పాఠకులకు విగ్రహారాధన నుండి పారిపోవడమే మొదటి ప్రాధాన్యత.

**వచనము 15.** జ్ఞానము గల బోధకునిగా, విషయాలను పరిశీలించుట ద్వారా వారికి వారే **ఆలోచించు** కొనమని పౌలు తన పాఠకులకు చెబుతున్నాడు. నేను చెప్పు సంగతిని మీరే ఆలోచించుడి అని అతడు సవాలు చేసాడు. కొరింథీయులు వివేచనగలవారమని పౌలు అంగీకరించాడు. కాని అతను ఉపయోగించిన మాటలలో పరిహాసముంది. అతడు వారిని **బుద్ధిమంతులు** (φρόνιμοι, *phronimoi*, సున్నితమైనవారు; NRSV; ESV) అని అన్నాడు. ఆ పదము అతని పత్రికలలో కేవలం నాలుగు యితర సందర్భాలలో కన్పిస్తుంది.[7] ప్రతి విషయాలను అపొస్తలుడు కొంత పరిహాసంతో పదాన్నుపయోగించినాడు. స్వీయ ప్రకటితమైన బుద్ధి, ఎల్లప్పుడు అర్థ సహితం కాదనిపిస్తుంది. చాలా సాధారణంగా అనువదించబడిన "బుద్ధి" (σοφός, *sophos*) అను పదము అతని పత్రికలలో పదునాలుగు సార్లు కన్పిస్తుంది (1 కొరింథీయులలో తొమ్మిది సార్లు). కొన్ని సార్లు అనుకూల అర్థములో మరికొన్ని ప్రతికూల అర్థములో ఉపయోగించబడింది.

కొరింథీ సంఘము యెదుట తన పత్రికను చదువుతున్నప్పుడు పాఠకులు వివేచన ఉపయోగించాలని పౌలు నమ్ముచున్నాడు. అక్కడున్న ప్రతి క్రైస్తవుడు విగ్రహాల ఆలయాలలోని భోజనం ద్వారా ఆకర్షించబడలేదు. పేద కూలీలు మరియు బానిసలు ఈ భోజనాలు వడ్డించేవారు. కాని వారు విగ్రహాలయమందలి భోజన శాలలో కూర్చుని అన్యదేవతాచారలలో పాల్గొనరు. అది ఐశ్వర్యవంతుల ఆచారము. కొరింథీలో పేద ధనికులు మధ్య సామాజిక విభజన విస్మరించబడలేదు. పౌలు Ôమన పితరులుÕ (10:1) అని సంబోధించిన మాటను బట్టి స్థానిక సంఘంలోని మరింత అధిక ధనవంతులు యూదుల నేపథ్యానికి చెందినవాళ్లు వ్యాపారులే అని సూచిస్తుంది.

**వచనము 16.** 8లో ప్రారంభించిన విగ్రహ ఉత్సవాలలో పాల్గొనుటను గూర్చిన చర్చకు తిరిగి వచ్చాడు. విగ్రహాలకర్పించబడిన మాంసము తినుట వలన దేవుని కేమీ నష్ట వాటిల్లదని అతడు అంగీకరించాడు (8:8; 10:25 చూడుము). పూజలు ప్రార్థనలు దేవునికి అర్పించినపుడు విగ్రహాలయమందు మాంసము తినినప్పడు మాత్రమే దేవుని ఆరాధించినట్లవుతుంది. కొంతమంది క్రైస్తవులు విగ్రహాలు వట్టివని, ఆ విగ్రహ సంబంధమైన భోజనంలో పాల్గొంటే అది పెద్ద తప్పేమి కాదని గుర్తించారు. అన్యదేవత ఆచారాల జోక్యమును అంత సులభంగా తీసివేయలేమని పౌలు చెప్పాడు. ప్రభువు భోజనంలో పాలుపొందే సమయంలో దానిని పంచుకొనే బల్లను గురించి పౌలు మాట్లాడుచున్నాడు. ఆశీర్వాచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకోనటయే గదా (11:24, 25 చూడుము).

పాలు పొందుట (పాల్గొనుట; NIV) ద్వారా క్రైస్తవులు (1) క్రీస్తు అనుగ్రహించిన ఆశీర్వాదముల్లో పాలుపొందారు, (2) ఆయన దైవత్వము మరియు శిలువపై అతని

మరణం ప్రభావాన్ని ఒప్పుకున్నారు, మరియు (3) శరీర మందలి సహోదరీ సహోదరులతో సాధారణ ఒప్పుకోలును స్థిరపరిచారు అని పౌలు స్పష్టముగా చెప్పుచున్నాడు. అదంతా సత్యము గనుక విగ్రహలయమందు భోజనం బల్లలో పాలు పొందుట కేవలం తినుటకంటే ఎక్కువ అనే అర్థాన్నివ్వడం లేదా? విగ్రహాలయమందు భోజనము చేయుటకు విరోధముగా పౌలు అలాంటి బలమైన విషయాలు చెప్పడంలో ఆశ్చర్యం లేదా (8:10-13)!

రొట్టెకు ముందు పాత్రను గూర్చి పౌలు చెప్పాడానికి ఏదైనా ప్రాదాన్యత ఉన్నదా? ఏమిలేదు. పాప పరిహారము కొరకు క్రీస్తు చిందించిన రక్తము గురించి మొదట ఆలోచించడం సాధ్యమే గదా! రక్తము యొక్క రూపము స్పష్టము, విరిగిన శరీరమును ఆలోచించుటకు ముందే జంతు బలిని గూర్చిన ఆలోచన పాత్రను అపొస్తులని మనస్సుకు తెచ్చినదేమో. ప్రభువు భోజనమును గూర్చిన మత్తయి 26:26-35 లేదా మార్కు 14:17-25లో యివ్వబడిన సమాచారము కంటే లూకా 22:14-20లో యిచ్చిన సమాచారము ఇంకా చెప్పాలంటే దీనికంటే 11:23-26లో పౌలు ఇచ్చిన వ్యాఖ్యానము చాలా సన్నిహితంగా వుంది. ప్రభువు భోజనమును ఏర్పాటు గూర్చిలూకా వ్రాస్తూ యేసు మొదట పాత్రను చెప్పినట్లు (లూకా 22:17-19) వ్రాసాడు. అయినప్పటికీ, అపొస్తలుడు ఆ మొత్తం సంఘటన ఆలోచిస్తున్నాడు. రొట్టె మరియు పాత్ర యొక్క క్రమమును బహుశా అంతగా పట్టించుకొని చెప్పినట్లుగా లేదు.

**వచనము 17.** ప్రభువు భోజనములో పాలు పొందుట అనేది విశ్వాసుల సంఘమును శరీరమందు ఒకరితో మరియొకరిని మరియు ప్రభువుతో ఏకం చేస్తుంది. **మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుటయే గదా? రొట్టె యొక్కటే గనుక అనేకులమై మనము ఒక్క శరీరమైయున్నాము** అని పౌలు వ్రాస్తున్నాడు. తార్కికంగా, విగ్రహారాధనకు సంబంధించిన విందులలో పాలు పంచుకొనుట అనగా అందులో పాల్గొనువారు ఒకరితో నొకరు మరియు విగ్రహముతో ఐక్యమగుచున్నారని అలోచింపరా?

సంఘము కొరకు ప్రభువు భోజనం విషయంలో దాని ప్రాధాన్యత గురించి కొన్ని విషయాలు చెప్పాడు. రొట్టె మరియు గిన్నె జ్ఞాపకార్థమైనవి కాని ఆహారం అంతకంటె ఎక్కువ. అది సహవాసము మరియు సహభోజనము కూడా. కూడుకొన్న సంఘము రొట్టె విరిచి గిన్నెలోనిది త్రాగుతారు. అదే విశ్వాసంను అంగీకరిస్తున్నవారు శరీర (సంఘ) జీవితంలో పాల్గొనేటప్పుడు వ్యక్తిగత భాగస్వాములుగా పాల్గొంటారు.

రొట్టెను విరిచి గిన్నెలోనిది త్రాగుట అనునది క్రైస్తవులకు కేవలం ఒక ఆచారము లేక సంస్కారవిధి అయినప్పుడు వారు తమ జన్మహక్కును తమకుతామే దోచుకుంటున్నారు. ప్రభువు దినమందు సంఘముతో కూడుకొనని వ్యక్తి గొప్ప ఆత్మీయ నష్టాన్ని కలిగి వుంటాడు. క్రైస్తవుల సమాజ కూడికకు ప్రభువు భోజనం మూలము అయినందున శరీరములో లేకుండా ఒంటరిగా రొట్టె విరిచినపుడు ప్రాథమికంగా వున్న దాని అర్థము మారిపోతుంది.

**వచనము 18.** NASB అనువాదకులు Ἰσραὴλ κατὰ σάρκα (*Israēl kata sarka*, అక్షరార్థముగా "శరీర ప్రకారమైన ఇశ్రాయేలు") **ఇశ్రాయేలు** ఒక జాతిగా అర్థం

చేసుకున్నారు. అదే నిజమైతే, భౌతిక, చారిత్రక సంబంధమైన ఇశ్రాయేలీయులకు మరియు ఆత్మసంబంధమైన ఇశ్రాయేలుకు అనగా క్రీస్తు శరీరమునకు మధ్య వ్యత్యాసమును చూపుచున్నాడు. మోషే ధర్మశాస్త్రము క్రింద జీవించినవారికి యాజకులు ఉన్నారు. ఆ యాజకులు **బలి అర్పించిన వాటిని** తిన్నారు గనుక **బలిపీఠముపై** వున్న వాటితో పాలుపొందారు. కొరింథీలోను మరియు ప్రతిచోట వున్న ఆత్మసంబంధమైన ఇశ్రాయేలీయులకు భౌతికమైన బలిపీఠం లేదు, ముఖ్యకంగా యాదా ఆచారాలతో సంబంధమున్నవారు, కొంత సంబంధాన్ని గ్రహించాలి కోరాడు.

Garland మరలా 10:1-11ను చూపుతూ "శరీర ప్రకారముగా" అను మాటను గుర్తుచేస్తూ అది అరణ్యములో ఇశ్రాయేలీయుల విగ్రహారాధనకు సంబంధించిన అని అన్నాడు.[8] ఏది ఏమైనప్పటికి, "బలిపీఠముతో పాలివారైనవారు" అనునది సాధారణముగా యూదా మతమునకు సంబంధించినది, ప్రత్యేకంగా అరణ్యంలోని అనుభవానికి సంబంధించినది కాదు. "శరీర ప్రకారముగా" ఇశ్రాయేలీయుల ఆరాధన మరియు విగ్రహాల ఆరాధన ఈ విషయంలో పోలిక గలిగివున్నాయి. బలిపీఠమువద్ద సేవచేసి దానిపై అర్పించిన బలిని పంచుకుంటారు. యాజకులు మరియు ఆరాధకులు అర్పించే మాంసము దైవత్వమునకు అర్పించే దానితో ఏకమై వుంటుంది.

**వచనము 19.** విగ్రహాలయమందలి బలులను యోరుషలేము దేవాలయములోని బలులతో పోలుస్తూ అన్యదేవుళ్ళు ఆరాధనకు ఎలాంటి విశ్వసనీయత లేదని పౌలు చెప్పాడు. అతడు వెంటనే తన పాఠకులకు **విగ్రహార్పితములో ఏమైన ఉన్నదనియైనను లేదా విగ్రహములో ఎమైనా ఉన్నదనియైనను** (8:4 చూడుము) అనుకోనవద్దని గుర్తు చేసాడు. తమ దేవుళ్ళ యొక్క బలిపీఠముల యొద్ద యాజకులు ఆచారించే విగ్రహారాధన కార్యకలాపాలకు యూదా మతములోని యాజకులకు కొన్ని పైకి కన్పించే పోలికలున్నాయి. కాని యూదులు సేవించే దేవుని గూర్చిన వాస్తవికత అన్నిటకంటే భిన్నమైనది.

**వచనము 20.** ఒక విధముగా విగ్రహము వట్టిది (8:4), ఎందుకంటే విగ్రహాలలో ఎలాంటి శక్తి లేదు. ఇంకను పౌలు విగ్రహారాధన దయ్యముల సంబంధమైనది చెప్పచున్నాడు. అతడు విగ్రహములను దయ్యములతో సమానము చేయక విగ్రహాలు సాతానుచే ప్రేరేపించబడిన వ్యక్తులుగా చెప్పాడు. అవి లోకములోని యితర దుష్టశక్తుల్లాంటివే. యెహోవా సన్నిధినుండి బయలు వెళ్లిన "అబద్ధములాడు ఆత్మ" ద్వారా ప్రవచించిన ప్రవక్తలు సిద్కియా మరియు యితరులు మాటలను ఆరోపిస్తూ మీకా చేసిన దానికంటే ఎక్కువేమి అతడు చేయలేదు (1 రోజులు 22:22, 23). అపోక్రిప పనియైన "బారుకు" (క్రీ.పూ. 175) తెలియజేసిన విధముగా విగ్రహాలు దయ్యములతో కలిసినవి. బారుకు గ్రంథకర్త, "నీవైతే దేవుళ్ళు కాని దెయ్యములకు బలులర్పించి నీ సృష్టికర్తకు కోపము పుట్టించావు"[9] అని అంటాడు. పౌలు కాలమునకు పూర్వం అబద్ధ దేవుళ్ళుతో దయ్యములకు సంబంధముండే ఓ దీర్ఘకాల ఆచారముండేది.

విగ్రహాలనారాధించే వారు దయ్యాల ప్రభావము పనిచేసే బల్లయొద్ద పంచుకొనచున్నారు. ఇశ్రాయేలీయులు విగ్రహారాధన చేసినపుడ సయితము ఇశ్రాయేల దేవుడు తప్ప మరియొక దేవుడు లేడని వారు నమ్మేవారు. "వారి విగ్రహములు . . .

మనుష్యుల చేతి పనులు" (కీర్తనలు 115:4) కీర్తనకారుడు వ్రాసాడు. విగ్రహములు కేవలము వివేచింపవు, గ్రహింపవు . . . చూడవు . . ." (యెషయా 44:18-20) అని దేవుని ప్రజలు గుర్తించారు. విగ్రహాలు దేవునికి విరోధముగా నిలిచిన దుష్ట శక్తులు గనుక అన్యదేవుళ్ళు, బలులు మరియు కర్మకాండలలో నిజమైన అస్తిత్వము ఘనపరచబడుటను బట్టి పౌలు తృప్తి చెందాడు. అన్యలు దుష్టత్వమునకు లోబడినట్లు విగ్రహాలు కంటికి కన్పించే సాక్ష్యాలు. Garland ప్రకారం, "విగ్రహాలు అచేతన పదార్థములచే నిర్మించబడినవి అయినప్పటికీ అవి ఇంకా ఒక వాస్తవాన్ని ప్రతిబింబిస్తూ, అది ఒక విలువ వ్యవస్థ మాత్రమే అయితే, ప్రత్యేకంగా దేవునితోనే పోటీ పడుతున్నాయి అనేది పౌలు యొక్క వాదన."[10]

ఒక క్రైస్తవుడు విగ్రహాలకు ప్రతిష్ఠించిన దేవాలయమందు కూర్చుని విగ్రహాలకర్పించబడిన మాంసమును తినడం అంటే తన పని ద్వారా విగ్రహనామములో ప్రార్థిస్తున్నాడని ఆ విధముగా దయ్యముతో పాలిభాగస్థుడగుచున్నాడని అర్థము. ఏవిధమైన మానసిక సిద్ధపాటు లేదా అత్యున్నత జ్ఞానమని చెప్పకోవడం అతను చేయు పనిని మార్చలేదు. పౌలు చెప్పిన మాట నిశ్చయము. **అన్యజనలర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే** అర్పించుచున్నారు. అలాంటి అన్యజనుల ఆచారాలలో కలుసుకొనువారు వారితో పాలిభాగస్థులగుచున్నారు. మీరు దయ్యములతో **పాలివారవుట నా కిష్టములేదు** అని పౌలు చెప్పుచున్నాడు. పౌలువలె యోహాను కూడా అన్యజనాంగము గూర్చి ఈలాగు చెప్పుచున్నాడు, "దయ్య ములను, చూడను వినను నడువను శక్తిలేనివై, బంగారు వెండి కంచు రాయి కర్రలతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు" (ప్రకటన 9:20).

**వచనము 21.** చాలా కారణాలు చెప్పిన తరువాత ఒక నిర్ణయము తీసికొనునట్లు పౌలు ఆ విషయాన్ని ముగించాడు: ఒకడు ప్రభువు బల్ల ద్వారా క్రీస్తులో పాలుపొందునట్లు లేదా దయ్యాల ప్రభావిత ఆరాధనలో పాలుపొందునట్లు పౌలు ఆ విషయాన్ని ముగించాడు. ఒకరు ప్రభువు బల్ల ద్వారా క్రీస్తులో పాలుపొందునట్లు లేదా దయ్యాల ప్రభావిత ఆరాధనలో పాలుపొందునట్లు తానే నిర్ణయం తీసుకోనవలసి ఉన్నది. శాసనము చాలా స్పష్టంగా నిష్కర్షగా వుంది. ప్రభువు బల్ల మీద ఉన్నదానిలోను **దయ్యముల . . . బల్లమీద ఉన్న దానిలోను** కూడా పాలుపొందనేరరు అను విషయంలో రాజికి అవకాశము లేనేలేదు.

మేఘము క్రింద వున్న మన పితరులు (10:1) మరియు దృష్టాంతములుగా ఉన్న అరణ్యములోని ఇశ్రాయేలీయులు (10:7-10) అని పౌలు చూపుటలో క్రైస్తవులుగా మారిన యూదులు విగ్రహాలలో భజించడానికి ఒకో ఆర్థిక అవసరాలుగా భావించినట్లు తెలుస్తుంది. యూదులుగా వారు ఎప్పుడూ విగ్రహాలు వట్టిదని గుర్తిస్తారు, వారు క్రైస్తవులుగా మారినపుడు ఏమీ మారలేదు. జీవించు నిమిత్తము కొరింథీలో నున్న వ్యాపార సమావేశములలో పాల్గొనవలసిన అవసరము ఉంది అని వారు వాదించారు. అందువలన వ్యాపార విషయాలు చర్చించుకొనే దేవాలయ భోజన శాల సమావేశాలకు వారు వెళ్ళవలసి యున్నది. దాని ఫలితమై పనులు చేయవలసి యున్నది.

కొరింథీల సంఘము విభిన్న సామాజిక ఆర్థిక హుదాలతో కూడిన సంకరజాతి ప్రజలనుండి దాని సభ్యుల సంఖ్యను ఆకర్షించింది నిజమైతే, తక్కువ హుదాగల వారి కంటే ఉన్నత హుదాగల ప్రజలు విగ్రహాలకు అర్పించబడిన మాంసమును వాడుకగా తినుటకు ఒక ఆర్థిక పరమైన ఉద్దేశము కలిగియుంటారు. Wayne A. Meeks ఇలా గమనించినాడు,

> ఇది బహు ఐశ్వర్యంతులు, "బలముగల" సభ్యులు గలది. విగ్రహములకు అర్పించబడిన మాంసమును తినడం రద్దు చేస్తే చాలా త్వరితంగా వారి వ్యాపారము మరియు సామాజిక సంబంధాలు తగ్గిపోతాయి. పేద వర్గాలవారు స్వల్పంగా ప్రభావానికి గురవుతారు. మరి ఎక్కువగా పేదలు మాంసమును బహు తక్కువగా తింటారు. వారు దానిని సాంప్రదాయిక సందర్భాలలో మరియు పరిస్థితులతో అనుబంధం కలిగి ఉంటారు.[11]

క్రిస్పు (అపొ. 18:8) మరియు సోస్తేనేసును (అపొ. 18:17; 1 కొరింథీ. 1:1) వంటి ఐశ్వర్యవంతులైన యూదులు యూదా మతము యొక్క ఖచ్చితత్వమును వారిని దానితో పోల్చినపుడు క్రైస్తవ సందేశము యొక్క కొన్ని విషయాలలో స్వాతంత్ర్యపు గొంతు కనుగొనియుండవచ్చును కాని విగ్రహాలను సేవించడంలో పౌలు పరిస్థితి మరింత ఖచ్చితంగా ఉన్నట్టు తెలుసుకున్నారు. "బహు ఐశ్వర్యవంతులైన" అన్యులు, పోల్చుట ద్వారా, ఆలయ అసోసియేషన్ నిషేధించడంలో ఎలాంటి విజ్ఞప్తిని కనుగొన్నట్లు లేదు.

**వచనము 22.** కొరింథీలోని మొదటిగా మార్పు చెందినవారు బాప్తిస్మము ద్వారా క్రీస్తును ధరించుకొని (అపొ. 18:8)[12] నది మొదలుకొని నాలుగు సంవత్సరములు గతించి యుండవచ్చును. అన్యులైన క్రైస్తవులు పాత నిబంధనలో ఉపదేశించ బడ్డారు. పాత నిబంధన ప్రవచనాలు మరియు నెరవేరింపుకు ప్రాధాన్యతనిచ్చారు. పాపిరస్ చుట్టలు లేదా ఇతర వ్రాత సామగ్రి కొరత మరియు వ్యయం వలన అన్యులైన క్రైస్తవులు హీబ్రూ లేఖనాల్లో లేదా పురాతన ఇశ్రాయేలీయుల యొక్క ఆలోచనావేదికలో బాగా ప్రావీణ్యం సంపాదించి యుండక పోవచ్చు. యూదా మతములో వేరుపారినవారు, మరియొక విధముగా, **ప్రభువునకు రోషము పుట్టించెదమా?** అనే అర్థమును బాగుగా ఎరిగినవారు.

పౌలు తన పాఠకులకు ఈ వచనములో యిచ్చిన అలంకారిక ప్రశ్నలు వ్యతిరేక సమాధానమును కోరతాయి. ఖచ్చితంగా "ప్రభువునకు రోషము పుట్టించట" మనకు ఇష్టం లేదు (ద్వితీ. 32:16, 21 చూడుము). **మనము** ఆయనకంటే **బలవంతులముకాము** (యోబు 37:23; యెహెజ్కేలు 22:14 చూడుము). పాతనిబంధన అంతటా విగ్రహారాధన దేవుడు అసహ్యించుకోనేంతగా అయనకు కోపము రేపింది.

## "స్వాతంత్ర్యము గలవి" మరియు "చేయదగినవి" (10:23-30)

**[23]అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు**

**చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగజేయవు. [24]ఎవడును తనకొరకే కాదు, ఎదుటి వానికొరకు మేలుచేయ చూచుకొనవలెను. [25]మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక కటిక వాని అంగడిలో అమ్మునదేదో దానిని తినవచ్చును.**

**[26]- భూమియు దాని పరిపూర్ణతయు ప్రభువునిపై యున్నవి.**

**[27]అవిశ్వాసులలో ఒకడు మిమ్మును విందుకు పిలిచినపుడు వెళ్ళుటకు మీకు మనస్సుండిన యెడల మీకు వడ్డించినది ఏదో దానిని గురించి మనసాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక తినుడి. [28]అయితే ఎవడైనను మీతో ఇది బలి అర్పించబడినదని చెప్పియెడల అట్లు తెలిపిన వాని నిమిత్తమును మనస్సాక్షి నిమిత్తమును తినకుడి. [29]మనస్సాక్షి నిమిత్తముగా నీ సొంత మనస్సాక్షి నిమిత్తముకాదు యెదుట వాని మనస్సాక్షి నిమిత్తమే ఇలాగా చెప్పుచున్నాము. ఎందుకనగా వేరొకని మనస్సాక్షిని బట్టి నా స్వాతంత్ర్య విషయంలో తీర్పు తీర్చబడనేల? [30]నేను కృతజ్ఞతతో పుచ్చుకొనిన యెడల నేను దేని నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నానో దాని నిమిత్తము నేను దూషించబడనేల?**

విగ్రహానికి ప్రతిష్ఠించబడిన దేవాలయ భోజనములో పాలు పంచుకొనుట విగ్రహారాధనయే అని అది ప్రభువునకు కోపము పుట్టిస్తుందని పౌలు స్థిరపరచాడు. కేవలం మాంసము తినడం మాత్రమే పాపము కాదని, దానికి సంబంధించిన భోజన ప్రక్రియ అంతటియందు పాలిభాగస్థులు కావడమే పాపము అని పౌలు అంగీకరించాడు.

రెండవ కారణమును బట్టి పౌలు వ్రాసాడు. విగ్రహాలకర్పించబడిన మాంసమును ఎక్కడ తిన్నాడు అనే దానితో నిమిత్తము లేకుండా ఒకరి ప్రవర్తన మరియొక బలహీన సహోదరుని విశ్వాసముపై ప్రభావము చూపుతుందన్న విషయాన్ని ఆలోచించాలని అంటున్నాడు.

**వచనము 23.** ఈ వచనములో ముఖ్యమైన మాట **స్వాతంత్ర్యము కలదు** (ἔξεστιν, *exestin*). క్రీస్తు తన ప్రజలకు ఏమి చేయుటకు అధికారం ఇచ్చాడు? క్రైస్తవ ప్రవర్తన అంగీకరించే పరిమితులు ఏమిటి? ప్రతి విషయాన్ని "సరి" లేదా "తప్పు" అని పిలువబడే ఒక చక్కని వర్గంలో ఉంచడం వంటిది సౌకర్యవంతంగా ఉంటుంది. కాని క్రైస్తవ జీవితం దానికంటే చాలా సంక్లిష్టమైనది. ఇవ్వబడి ఆచరణ ఒక సందర్భములో నిర్దోషమైనదిగాను మరియొక సందర్భములో అపరాధ బావము మోపబడినదిగాను వుండవచ్చును. పరిస్థితులు చాలా అవసరము. విగ్రహాలకర్పించబడిన మాంసమును తినుట అనేది అలాంటి విషయమే.

**అన్ని విషయములందు నాకు స్వాతంత్ర్యము కలదు** అనగా అన్ని **చేయదగినవి** అని అర్థము **కాదు.** తన సహోదరీ సహోదరులను ప్రేమించే క్రైస్తవుడు తన పనులు వారిపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో ఆలోచించాలి. ఈ యివ్వబడిన పని నిర్దోషమైనదే కావచ్చు. అయితే బలహీన మనస్సాక్షిగల మరియొకని అది భాదించవచ్చును. బలమైన క్రైస్తవులు దేవుని ప్రజలను కట్టాలని కోరుకోవాలి. కాబట్టి స్వాతంత్ర్యమునకు విధేయత చూపేవారు తన ప్రవర్తన సరియైనదా కాదా అని నిర్ణయించు కొనుటలో యితర

ప్రశ్నలకు సమాధానం యివ్వాలి. స్వాతంత్రం కలిగి యుండుట ఒక పనిని సరియైనదిగా చేస్తుందని భావించనవసరములేదు.

క్రీస్తులోనికి మార్పు చెందుతూ తమ పాప జీవిత విధానాలను విడిచిపెట్టిన కొందరు తాము ఎలా ప్రవర్తించవలెనో యింకా నేర్చుకోనవలసియున్నది. వ్యభిచారము మరియు దొంగతనమును వెనుక వేసేస్తే సరిపోదు (6:9-11 చూడుము). యేసు తన అనుచరులను ఉన్నతస్థాయి జీవితానికి పిలిచాడు. గత వ్యాజ్యెము యొక్క సందర్భములో, "అంతకంటె అన్యాయము సహించుట మేలు కాదా? దానికంటె మీ సొత్తుల నపహరింపబడనిచ్చుట మేలు కాదా?" అని పౌలు అడిగాడు (6:7). ఒక క్రైస్తవుడు స్వాతంత్ర్య విషయంలో స్థిరపడ్డాడు అనుట ప్రభువు మన యెదుట ఉంచిన మాదిరిని అవగాహన లేకపోవడాన్ని సూచిస్తుంది.

ఏది స్వాతంత్ర్యము లేదా ఏది స్వాతంత్ర్యము కాదు అనే విషయాలను మించి అపొస్తలుడు పొరుగువాని క్షేమమును వెదకడమే బాధ్యత అని చూపుతున్నాడు. ఒకని స్వాతంత్ర్యము గురించి గట్టిగా వాదించడం ఒక విశ్వాసికి అన్ని వేళలా మంచిది కాదు (బహుశా ఎప్పుడు కూడాను).

**వచనము 24.** క్రీస్తు మహిమ ప్రశ్నించబడినప్పుడెల్లా, క్రైస్తవుల ప్రవర్తన యితరులపై ప్రభావము చూపినప్పుడెల్లా **ఎవడును తనకొరకే కాదు, ఎదుటి వానికొరకు మేలుచేయ చూచుకొనవలెను**[13] అని పౌలు చెప్పుచున్నాడు. విశ్వాసి "తన మేలును చూచుకొన" కూడదని పౌలు చెప్పినపుడు స్వంత ప్రయోజనాలను చేకూర్చేవాటిని విడిచి పెట్టాలని తన పాఠకులకు ఆ విషయాలు వదిలివేసాడు. క్రైస్తవుడు తన స్వంత మేలు ఘనత, విశేషాధికారమును ప్రాధాన్యతగా చేసుకొనకూడదు. బదులుగా అతడు తన పొరుగువాని మేలు, క్షేమము మరియు ఆత్మీయ ఎదుగుదలను కోరాలి.

**వచనములు 25, 26.** పౌలు పత్రికలోని వివిధ విభాగాలు కొరింథీలోని క్రైస్తవులు వేర్వేరు శక్తితో ప్రస్తావించబడ్డారు. సంఘమంతటా చీలికలున్నట్లు రుజువైంది. కానీ కొందరు యితరులకంటే ఎక్కువగా మఠాతత్వ ఆత్మలో పట్టుబడ్డారు. ప్రతి సభ్యుడు వ్యాజ్యెమును పరిష్కరించుకొనుటకు లౌకిక న్యాయం స్థానాలను ఆశ్రయించుట లేదు. సహోదరులు ఆత్మవరములు పట్ల సమానమైన ఉత్సాహం చూపలేదు. అదే విధంగా ఈ విశ్వాసులందురు విగ్రహాలయములయందు మాంసమును తినే తమ స్వాతంత్ర్యమును కాపాడుకొనుటలో ఆసక్తిగా లేరు. దాని విషయములో, పౌలు ప్రాథమికంగా క్రైస్తవులుగా మారిన ధనవంతులైన యూదా చేతివృత్తుల వారు మరియు వ్యాపారస్థులను ఎదుర్కొని వారు వ్యాపార సమావేశాలలో పాల్గొనవచ్చునని ఆయనను కోరియుండ వచ్చును. వారి ప్రవర్తన విషయంలో పౌలు చేసే విమర్శ ఎలాంటిదైనా, అడిగినవారు క్రీస్తులోనికి రాక ముందు తమ తోటి యూదుల నుండి ఎదుర్కొన్న దానికంటే నీచమైనది కాదు. వారు యూదుల సమాజ మందిరములో సభ్యులై ఉన్నప్పుడు వారు ఉపయోగించిన అదే గరిష్ఠ వాదనతో ఆయన అభ్యంతరాలను ఎదుర్కొన్నారు.

"విగ్రహము వట్టిది" అనే స్థిరత్వమును గూర్చిన వాదన పౌలుకు విన్పించబడింది. ఈ క్రైస్తవులకు ఆ దేవుళ్ళు ఉనికిలో లేరని తెలుసు కాబట్టి, వారు విగ్రహాలయమందలి విందులో పాల్గొనినప్పుడు అది విగ్రహారాధన అన్న అపరాధ బావన వారికి కలుగలేదు.

గ్రీకు దేవుని బలిపీఠముపై అర్పించబడిన మాంసమును ఆ దేవునికి చెందుతుందని వాదించకుండ పౌలు జాగ్రత్త పడినాడు. ఆ దేవుడు వట్టిది అని అతడు అంగీకరించాడు. లేని దానికి ఎవడు స్తుతించడు లేదా వేడుకొనడు కాబట్టి ఒక క్రైస్తవుడు సంతకు వెళ్ళి అన్యబలిపీఠముపై అర్పించబడిన మాంసమును కొని ఏ దోషారోపన లేకుండ తినవచ్చును. అయినప్పటికీ, విగ్రహాలయమందు మాంసము తినకూడదు. ఇలా చేయడం అసమర్థులు లేదా తేడాను వివేచింపలేని క్రైస్తవుల విశ్వాసమును బలహీనపర్చడం అవుతుందని పౌలు చెప్పాడు.

చాలామంది యూదుల కంటే విగ్రహారాధనను నిర్వచించడంపై అపొస్తలుడూ కఠినంగా ఉన్నాడు, అయితే అతనిని యూదులైన సహచరులతో పోలిస్తే అతడు మరింత ఉదాత్తంగా ఉన్నాడా? **ఏ విచారణయు చేయక కటికవాని అంగడిలో అమ్మునదేదో దానిని తినవచ్చు** (10:25) మరియు విగ్రహములకు అర్పించినవాటిని (అపొ. 15:28) అనే వాటి మధ్యగల ఉద్రేక్తత స్పష్టమైంది. అయితే యెరూషలేము మహా సభ వారిచే నిరోధించబడిన విషయము ఉద్రిక్తతను సరిచేయుటకు దోహదపడుతుంది. అంతియొకయలోని అన్యలైన మరియు యూదులైన విశ్వాసులు ఒకే సంఘముగా ఉండుటకు ఒకే బల్ల సహవాసము అత్యవసరము. పాత రోజులలో, అక్కడ ఎలాంటి సమస్య ఉండేది కాదు (గలతీ. 2:12). కాని యెరూషలేము సంఘము నుండి దర్శించటానికి వచ్చిన వారు యూదా విశ్వాసులకు విగ్రహలకు అర్పించబడిన మాంసమును గురించి ప్రశ్నవేసారు. పేతురు మరియు యితరులు అన్యలతో కలిసి అపవిత్రమైన ఆహారమును తినకుండుండటానికి వారి భోజనం బల్ల సహవాసమునుండి వేరైపోయారు. ఆ విషయంలో పౌలు పేతురును ఎదిరించాడు. కాని అందరు ఒకే భోజన బల్ల యొద్ద సహవాసము కలిగియుండుటకు విగ్రహాలకర్పించబడిన మాంసమును అంతియొకయలోని యూదా మరియు అన్యక్రైస్తవులు తినకుండ వుండవలసిన అవశ్యకత గలదని పౌలు అంగీకరించాడు.

యూదా మరియు అన్యులైన క్రైస్తవుల మధ్య ఐక్యత నిమిత్తము (ప్రకటన 2:14, 20 చూడుము) యెరూషలేము సంఘము చేసిన ఆజ్ఞను పౌలు సమ్మతించాడు (అపొ. 15:30; 16:4 చూడుము). అసలు ఆ విషయమే లేనపుడు అంగడిలో కొనబడే మాంసమును గూర్చి అది అన్యుల బలిపీఠము మీద అర్పించబడినదైప్పటికి అపొస్తలునికి ఎలాంటి సమస్య లేదు. కొరింథీలోని విషయము యూదులు మరియు క్రైస్తవ విశ్వాసుల మధ్యగల భోజన బల్ల సహవాసమునకు చెందినది కాదు. బలహీన విశ్వాసులను బాధపరచే సంఘటనకు సంబంధించినది.

"మాంసపు అంగడి" (μάκελλον, *makellon*) అని అనువాదము చేయబడిన పదము క్రొత్త నిబంధనలోఈ ఒక్క చోటే కన్పించినప్పటకీ, ఇది క్రీ.పూ. 400 ఆరంభములోనే గ్రీకు రాతలలో కన్పించినది. లాటిన్ భాషలోని *macellum* అను పదము కొరింథీలోని Lechaeum రహదారికి తూర్పునగల అంగడికి సంబంధమున్న అసంపూర్ణ వ్రాతలలో (fragmentary inscription) కనబడింది. అంగడిలో అమ్మబడే ఎక్కువ మాంసము వివిధ దేవుళ్ళుకు[14] బలిగా అర్పించబడిన జంతువులకు సంబంధించినదే. ఆరాధికులు లేదా ఆలయ అధికారులు తినని అధిక మాంసము ప్రజలకు

అమ్మబడుతుంది. విగ్రహాలకు అర్పించబడిన మాంసమును విశ్వాసులు కొన్నపుడు వెలలో కొంత భాగము విగ్రహాలయానికి సహాయముగా పంపబడుతుంది. ఆర్థిక సమస్యను గూర్చి పౌలు పెద్దగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఒక విశ్వాసి తాను కొనిన ప్రతిదాని నుండి కలిగే లాభాల గురించి సమాధానం చెప్పలేడు.

అంగడిలోనికి వచ్చే ఏ మాంసమైనా అది దేవుని సృష్టిలో భాగమే గనుక అది మంచిదే. భౌతిక వస్తువులకు ఎలాంటి సహజ పాపము ఉండకూడదు. మాంసపు ముక్క యొక్క చరిత్రను పరిశీలించుట ద్వారా ఎవడు అధిక పరిశుద్ధుడు కాలేడు. **భూమియు దాని పరిపూర్ణతయు ప్రభునిపై యున్నవి** (10:26; కీర్తనలు 24:1 చూడుము).

**వచనము 27.** పౌలు రెండవ విషయానికి వచ్చాడు. బహిరంగ అంగడిలో కొనబడిన మాంసము విషయంలోని వాస్తవమే **అవిశ్వాసుల** యింటిలో వడ్డించబడిన మాంసము విషయములో అదే వాస్తవం అవుతుంది. వక్తిగతంగా అనగా వ్యక్తిగత గృహములో తినే మాంసము అనగా అది విగ్రహములకు అర్పించినది అయినా, కాకపోయినా అది కళంకములేనిది. **మీకు వడ్డించినది ఏదో దానినిగూర్చి మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక తినుడి** అని పౌలు చెప్పాడు. ఒకరి మనస్సాక్షికి అపరాధం లేకుండా లేదా నేరం లేకుండా చేయవచ్చునని పౌలు సూచించాడు. గ్రీకు మాట్లాడే ప్రపంచములో సన్యాసితగా పిలువబడే దానిలో అతనికి పాలు ఉండదు. నైతికంగా తటస్థంగా ఉన్న ఆహారాలు లేదా కార్యకలాపాల నుండి మానుకొనుట వలన ఒకడు పరిశుద్ధుడు కాలేడు.

ఒక క్రైస్తవుడు మాంసము తినే పని ద్వారా విగ్రహన్ని పూజించడు. దీని విషయమై పౌలు మరియు అతనితో విబేధించువారు అంగీకరించారు. ఎందుకనగా, విగ్రహారాధన అనేది మనస్సుకు హృదయానికి సంబంధించిన పని. ఒకడు విగ్రహారాధన సంబంధించిన బహిరంగ ఆచారాలలో శారీరకంగా పాల్గొంటే, ఒకానొక దశలో విగ్రహారాధన దర్శనము మరియు విగ్రహారాధన వాస్తవము ఒకటిగా కలిసిపోతాయి అన్ని పౌలు వాదనతో వారు విబేధించారు. విగ్రహారాధన అనేది తినుట అనే యాంత్రిక చర్య మాత్రమే కాదు. బహిరంగ ప్రదర్శన నుండి వేరైపోయేది కూడా కాదు. విగ్రహాలయమందు ఒక క్రైస్తవుడు మతాచారాలలో పాల్గొన్నప్పుడు అతడు వ్యక్తిగతంగా గృహములో మాంసము తినుట కంటే ఎక్కువగా ఆలోచించే విధంగా ముందుకు వెళ్ళాడు.

**మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణ చేయకుండ తినమని** పౌలు విశ్వాసులకు చెప్పాడు (διὰ τὴν συνείδησιν, *dia tēn suneidēsin*). మాంసము తిన్నందుకు అవిశ్వాసులు తృణీకరిస్తారేమోనని భయపడవద్దని అతడు పాఠకులకు చెప్పాడానికి యిష్టపడుతున్నాడు. ఒక విశ్వాసికి స్పష్టంగా చెప్పితేనే తప్ప, అతడు విగ్రహానికి అర్పించిన వాటి మాంసము తింటున్నాడని చెప్పుటకు ఎలాంటి కారణం కన్పించదు.

"మనస్సాక్షి" (συνείδησις, *suneidēsis*) అనే మాట అపొస్తలుల కార్యములందు రెండు సార్లు మరియు ఇరువది తొమ్మిది సార్లు పత్రికలో చెప్పబడింది. ఈ పదము 1 కొరింథీయులకు 8 మరియు 10 అధ్యాయాలలో ఎనిమిది సార్లు కన్పించింది. అయితే 10:25-29ల మధ్య అయిదు సార్లు ఉంది. ఇది గ్రీకు ప్రపంచంలో "మనస్సాక్షి" అనునది అవమానం, గౌరవం వంటిది, ఇతరుల దృష్టిలో తనకున్న గౌరవం గురించి అంచనా చేయబడేది. "మంచి మనస్సాక్షిని" కలిగియుండుట అనగా పొరుగువారి యెదుట

అవమానము లేకుండా ఉండుటే. “మనస్సాక్షి” అనేది మొదటి క్రైస్తవ శతాబ్దములో పరిణమించిన పదము. ఈ సందర్భంలో పౌలు ఉపయోగించే ఈ పదము ఈ పత్రిక గురించి కష్టమైన వివరణాత్మక ప్రశ్నలలో ఒకదానిని తెస్తుంది.

**వచనము 28.** ఒక అవిశ్వాసి గృహములో వడ్డించబడిన మాంసమును తినే మూడవ ఆలోచన కొనసాగుతుంది. అవిశ్వాసుల సంఘము మరియు క్రైస్తవుల సమాజము మధ్యగల ప్రతికూల సంబంధాన్ని పౌలు తలంచారు. ఒక అన్యుడు తనతో పాటు వున్న అతిథులను సంతోషపరచాడానికి ఒక క్రైస్తవుడిని అవమానపాలు చేయాలని తనతోపాటు భోజనానికి అహ్వానిస్తారు. ఎవడైనా “ఇది విగ్రహాలకు అర్పించిన మాంసము” అని చెప్పినప్పుడు క్రైస్తవుడు ఏమి చేయాలి అను దాని గురించి పౌలు చెప్పాడు. “ఎవరైనా” అంటే, 10:27లో క్రైస్తవుని భోజనం చేయాడానికి అహ్వానించిన “అవిశ్వాసియై” యుంటాడు.[15] ఇవ్వబడిన అవకాశమును బట్టి, ఇతర అతిథుల సమక్షంలో పిలిచిన వ్యక్తి క్రైస్తవునితో “ఇది విగ్రహాలకు అర్పించబడిన మాంసము” అని తెలియజేస్తారు.[16] అప్పుడు అతడు తన వ్యక్తిగత నీతి మరియు విశ్వాసము యొక్క నీతి నిమిత్తము ప్రవర్తిస్తాడు. విగ్రహానికి గౌరవప్రదంగా అర్పించబడిన మాంసము యిది అని విశ్వాసికి ఒకసారి తెలిసినపుడు, ఇక అతడు దానితో చేసేది ఏమి ఉండదు.

అలాంటి పరిస్థితుల్లో, ఇబ్బందికరమైన పరిస్థితిలో తాను యిరుక్కు పోయానని తెలుసుకుంటాడు. ఆ మాంసము విగ్రహానికి అర్పించబడినదని ఒకసారి అతనికి తెలియగానే, అతడు భోజనం చేయుటమును మరియొక దేవునికి పరోక్షంగా ఆమోదం తెలియపర్చడం అవుతుంది. క్రైస్తవులు స్వచ్ఛమైన ఏకేశ్వరవాదం రాజీపడకుండ, వారి ఆరాధన ఒక్క దేవునికే అని గట్టిగా చెప్పినట్లుగా మరల “మనస్సాక్షిని” (10:28) తెచ్చుచున్నాడు. క్రైస్తవుడు “తనకు తెలిపిన వాని నిమిత్తము” భోజనము చేయకూడదు. విశ్వాసి యొక్క తిరస్కరణ పిలిచిన వానికి ఎందుకు బాధ కలిగిస్తుంది?

**వచనము 29.** ఒక క్రైస్తవుడు తనను భోజనానికి పిలిచి ఆ మాంసము ఎక్కడిదో తెలిపిన అవిశ్వాసి మనస్సాక్షి నిమిత్తము భోజనము చేయకూడదని పౌలు స్పష్టపరచినాడు **(నేను చెప్పుచున్నాను** అను మాటలో ఇది కనబడుతుంది).

ఒక వేళ అవిశ్వాసి నూతన క్రైస్తవ మతమునకు విరోధముగా లేదా పోరాడే తత్వముతో తనతో భోజనానికి రమ్మని క్రైస్తవుని పిలిచి యుంటాడని పౌలు తలంచి యుండవచ్చును. క్రైస్తవుని బహిరంగముగా చూపించడానికి ఈ అహ్వానం అయివుంటుందని అతడు ఊహించాడు. క్రైస్తవేతరుని “మనస్సాక్షి” - అతని పట్ల యితరుల అంచనా దృక్పథము - విగ్రహాలకర్పించబడిన దానిని విశ్వాసి బుద్ధి పూర్వకంగా తింటే అధికం కావచ్చును.

తినడానికి లేదా ఆ పని చేయుట ద్వారా అవమానము తనకుతాను తెచ్చుకొనునట్లు బహిరంగ దృశ్యాన్ని కలిగించేలా, క్రైస్తవుడు రాజీపడి తింటాడని పిలిచిన వ్యక్తి ఊహించవచ్చును. దానికి వ్యతిరేకంగా పని చేయమని పౌలు సలహాయిచ్చాడు: తన నిజాయితీ నిలబడాలని, భోజనానికి దూరంగా వెళ్ళాలని విగ్రహారాధనను నిర్లక్ష్యం చేయునట్లు సలహా యిచ్చాడు. క్రైస్తవుడు నీతిగల వాడని తన్నుతాను చూపించుకుంటే, పిలిచిన వ్యక్తి అవమానించబడతాడు. ఆ మనిషి యొక్క సామంతులు అతని క్రూర

యుక్తిని చూచేవారు. అతని వ్యక్తిత్వం దెబ్బ తింటుంది. అప్పుడు అతడు చెడు "మనస్సాక్షిని" కల్గివుంటాడు.

అపనమ్మకాలను ఋజువు చేస్తూ (*γάρ*, *gar*, "నిమిత్తము") పౌలు మొదటి రెండు ప్రశ్నలను వేసాడు: **ఎందుకనగా వేరొకని మనస్సాక్షిని బట్టి నా స్వాతంత్ర్యము విషయంలో తీర్పు తీర్చబడనేలా.** అవమానమును తెచ్చిపెట్టే ఒకనికి మంచి మనస్సాక్షిని కలుగజేయు నిమిత్తము పౌలు లేదా మరియొక క్రైస్తవుని స్వాతంత్ర్యమును ఎందుకు పరిమితం చేయబడాలి. క్రైస్తవులు తమ నమ్మకాలను అనుసరించాలని అపొస్తలుడు కోరారు. ఒక క్రైస్తవుడు తన సొంత స్వేచ్ఛ యొక్క వ్యయంతో క్రూరుడైన అతిథ్యమిచ్చేవాని గౌరమును కాపాడటము అనునది క్రైస్తవుని విశ్వాసానికి అంగీకరించలేని రాజీ అవుతుంది.

**వచనము 30.** తరువాత పౌలు ఇలా అడిగినాడు, **నేను కృతజ్ఞతతో పుచ్చు కొనినయెడల నేను దేనినిమిత్తము కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నానో దానినిమిత్తము నేను దూషింప బడనేల?** కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనే స్వాతంత్ర్యము అతనికి ఉన్నప్పటికీ ఆ అవిశ్వాసి తనకు వడ్డించబడినది విగ్రహాలకు బలియివ్వబడిన మాంసము అని చెప్పినప్పుడు ఆ స్వాతంత్ర్యము అవిశ్వాసిచే తీసివేయబడుతుంది.

ఈ పరిస్థితి గురించి పౌలు అడిగిన అలంకారిక ప్రశ్నలు ఒక విధమైన నిరసనను తెలుపుతున్నాయి. ఒక క్రైస్తవుని స్వేచ్ఛ ఎందుకు పరిమితం చేయాలి? దేవునికి కృతజ్ఞతలు చెల్లించి పుచ్చుకొను అహారములో పాలుపొందునపుడు ఒక క్రైస్తవుడు ఎందుకు విమర్శింపబడాలి? ఈ ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా ఉన్నాయి. క్రైస్తవుని స్వాతంత్ర్యము మరియొకని మనస్సాక్షిచే తీర్పు తీర్చబడకూడదు లేదా తాను కృతజ్ఞతలు చెల్లించి పుచ్చుకొను ఆహార విషయంలో దూషింపబడకూడదు. ఏది ఏమైనప్పటికీ, పౌలు ముందుగానే వివరించినట్లుగా భోజనముకు పిలువబడిన అతిథి (క్రైస్తవుడు) విశ్వాసము విషయములో రాజిపడటమో లేదా తన స్వాతంత్ర్యమును వదులుకోవడమునకు మధ్య దేనిని ఎంచుకోవాలో అనే సవాలును ఎదుర్కొంటున్నాడు. అలాంటి అలాంటి పరిస్థితిలో, ఏక సత్య దేవునియందు తనకున్న విశ్వాసము చూపించు నిమిత్తము అతడు మాంసమును తినడాన్ని నిరాకరిస్తాడు. క్రైస్తవుని స్వాతంత్ర్యము అన్ని ఆంక్షలనుండి స్వేచ్ఛ గలది అని కాదు.

## "దేవుని మహిమ కొరకు" (10:31-33)

**[31]కాబట్టి మీరు భోజనము చేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి. [32]యూదులకైనను, గ్రీసు దేశస్థులకైనను దేవుని సంఘముకైనను అభ్యంతరము కలుగజేయకుడి. [33]ఈలాగు నేను కూడ స్వప్రయోజనమును కొరకు, అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనము కోరుచు అన్ని విషయాలలో అందరి సంతోషపెట్టుచున్నాను.**

గ్రీకు-రోమను ప్రపంచములో సువార్త విస్తరిస్తుండగా క్రైస్తవులు నిరంతర పరిశోధన

క్రింద వున్నట్లు పౌలు గుర్తించాడు. దూషణలు, పోరాటాలు వారిని చుట్టుముట్టినవి. పౌలు పరిచర్యలో దశాబ్దాల తరువాత, సంఘము అంతర్గత కలహాలు మరియు బహిర్గత ఒత్తిడులతో కొట్టబడింది. రెండవ శతాబ్దము ముగింపు సమీపంలో, కార్తేజి నుండి గ్రంథకర్త అయిన టెర్టులియన్ సమాజముపైకి వచ్చే ప్రతి వినాశమునకు క్రైస్తవులే కారణము అని ఫిర్యాదు చేసినవారిని గురించి యిలా అన్నాడు,

> నగర గోడలంత ఎత్తుగా Tiber లేస్తే, నైలు తన నీటిని పొలాలకు పంపలేకపోతే, ఆకాశము వర్షించకపోతే, భూకంపం సంభవిస్తే, కరువు, అంటురోగాలు వస్తే, "క్రైస్తవులను సింహాల యొద్దకు విసరివేయండి" అని గట్టిగా కేక వేసారు.[17]

నేటి ప్రపంచములో క్రైస్తవులుగా మనము చేతనైనంత వరకు మంచి పేరును సమకూర్చుకోవాలి. సాధ్యమైనంత వరకు మంచి పొరుగువారముగా మనముండాలి (రోమా. 12:18 చూడుము), మనము దేవుని సంతోషపరచే జీవితాలను జీవించాలి.

**వచనము 31.** విగ్రహములకు బలిగా అర్పించినవాటి విషయము అని అపొస్తులుడు 8:1లో ప్రారంభించిన రెండు ఆవశ్యకతలను తన మాటలలో పొందుపరచాడు. సమస్తమును **దేవుని మహిమ కొరకు చేయాలని** స్పష్టమైన ప్రాధాన్యతను చూపించాడు. దేవుణ్ణి మహిమపరచాలనే ఉద్దేశం దయ్యములకు ప్రతిష్ఠించిన బల్లయొద్ద తిని త్రాగడంతో పొసగనిది (10:20, 21). ఇంకా వ్యక్తిగత స్వాతంత్ర్యము గురించి గట్టిగా పట్టుబట్టడము మరియు తక్కువగా జ్ఞానము గలవారిపై తన పనుల ప్రభావమును నిర్లక్ష్యము చేయడం విశ్వాసికి తగదు, వారు విశ్వాసులైనా సరే అవిశ్వాసులైనా సరే. విగ్రహాలు సేవించేవారు క్రైస్తవులు తమకు వడ్డించినది తినకుండ త్రాగకుండ తిరస్కరించినపుడు బాధపడవచ్చును. బాధను ఎప్పడూ మనము తీసివేయలేము కాని క్రైస్తవులు తమకు అవిశ్వాసులకు మధ్య అడ్డంకులు సృష్ఠంచే వాటిని తప్పక తీసివేయ ప్రయత్నించాలి. "క్రీస్తును తెలియజేసేది లేదా ముందుకు తీసుకువేళ్ళేది ఏదైనా సరే" అని లేఖనాల వివరణ సారాంశముగా Martin Lutherకు చెప్పబడింది. అదే అర్థములో పౌలు చెప్పిన "సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి" అనేది విశ్వాసుల పట్ల పౌలు అభిలాషయైయుంది.

**వచనము 32.** దేవుని మహిమ పరచు విధముగా పని చేయడమా లేదా యూదులను లేదా గ్రీకులను బాధపెట్టకుండ ఉండటమా దీనిలో ఏదో ఒకటి క్రైస్తవుడు ఎంచుకోవలసిన సందర్భము ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో, దేవుని మహిమపర్చడమే మొదట కావాలి. క్రైస్తవుడు చేయునది ఏవో కొన్ని నేరంగా ఉండుటం అనేది కొంత నిశ్చయము. ప్రమాదకరమైన చర్యలు తప్పించవచ్చని పౌలు సలహా ఇచ్చాడు, విశ్వాసి "ఏ నేరము" చేయకుండునట్లు తన మనస్సులో స్థిరపర్చుకోవాలి. అపొస్తులుడు యింతకు ముందే తన విచక్షణజ్ఞానమును వివరించాడు. క్రీస్తుకు తన్నుతాను సమర్పించుకున్న నిబద్ధత హద్దులలో, పౌలు యూదులకు యూదుడిగా, ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానిగా, బలహీనులకు బలహీనునిగా, మారాడు. "ఏవిధంగా చేతనైనను" కొన్ని ఆత్మలను క్రీస్తు రక్షణ యొద్దకు నడిపించడానికి ఎవ్వరినీ బాధపెట్టకూడదని అతడు ప్రయత్నించాడు (9:20-23).

**వచనము 33.** ఒకడు బోధకుడు యిష్టపడినా, యిష్టపడకపోయినా మరియు అతడు సిద్ధపడినా పడకపోయిన తాను చేసే దానిని బట్టి అతడు చేప్పేది పరిశీలించబడుతుంది. పౌలు ఘనత ఏమంటే, అతడు ఆ బాధ్యతను అంగీకరించుటకు యిష్టపడుచున్నాడు. 9వ అధ్యాయము అంతటా తన స్వంత మాదిరికి అపొస్తలుని వేడుకోలును మనము చూస్తున్నాము. ఒకడు తన స్వాతంత్ర్యము విషయమై పట్టుపట్టడం క్రైస్తవుని అగ్ర ప్రాధాన్యత కాదని అతడు వాదించాడు. "మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (4:16) అని అతడు కొరింథీయులతో ధైర్యముగా చెప్పగలిగినాడు. సువార్తను వినువారు తమ జీవితాలలోనికి సువార్తను తీవ్రముగా తీసికోవాలని వారి బోధకులు ఊహించుట సమాజసమే. ప్రతి బోధకుని ప్రభావము కొంత స్థాయిలో అతడు **స్వప్రయోజనమును కోరక, అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనమును కోరుచు**న్నట్లు చేప్పే అతని సామర్థ్యముచే కొలవబడుతుంది.

## అన్వయము

### సరియైన మరియు ప్రయోజనకరమైన జీవితము

"అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు" (10:23) అని పౌలు అన్నారు. కొన్నిసార్లు చెప్పబడినవి లేదా చేయబడినవి సాంకేతికంగా చెడ్డవి కావు. కాని సందర్భము కొరకు అవి సరిపోయినవి కావు. పొరుగువానిపట్ల క్రైస్తవుని ప్రేమకు కావలసినది తాను చెప్పబోయేది లేదా చేయబోయే దాని యొక్క ప్రభావమును గురించి అలోచించుట మరియు అసమంజసమైన దానిని తొలగించుట.

క్రైస్తవుని విభిన్నతలు తన మాట సమంజసమైనదో కాదో విమర్శించు కొనుటకు మరియు ప్రవర్తనను మార్చుకొనుటకు దోహదపడతాయి. మాటలు మరియు ప్రవర్తన చిన్న గుంపులో తగినవి ఉండకపోవచ్చు లేదా కొద్దిమంది సన్నిహిత స్నేహితులతో పెద్ద గుంపులో తగినట్లుగా ఉండకపోవచ్చును.

తన విషయాన్ని వాదించు నిమిత్తమై క్రైస్తవులు యితరులు పట్ల ఉన్న తమ ప్రేమను బట్టి స్వాతంత్ర్యమును వదులుకోవాలని, సామాన్య సత్యముకై పౌలు వేడుకున్నాడు. అనుమతించబడే ప్రతిదీ, ఒకడు సాంకేతికపై ఆధారపడి తన పక్షమున వాధించుకునే సమర్థత అంతా, వినువారికి క్షేమాభివృద్ధి కలిగించకపోవచ్చును (10:23). క్రైస్తవులు చేయు కొన్ని పనులు మరియు మాటలు వ్యక్తిగత పరిస్థితులకు పరిమితి చేయబడినవని అపొస్తలుచే నియమించబడిన నియామాలు బోధిస్తాయి. అనుమతించబడేవి మరియు తగినవి కానివి మధ్య సామాజిక గీత తరచుగా మారుచుండగా, క్రైస్తవుడు ఉన్న స్థాయి తేడా చూపుతుండాలి మరియు తగిన ప్రవర్తనకు మాదిరిగా ఉండాలి.

## విమోచింపబడిన వారికి భరోసాలు

సమన్వయము, సమతుల్యత కాలము మరియు క్రీడా నైపుణ్యాలును చూపే గగుర్పొడిచే దృశ్యాలను చూస్తూ వీక్షకులు ఆనందిస్తుంటారు. ఒక అద్భుతకృత్యములో భయము మనలను ఆవరించును. ఒక్క సెకండులోని తప్పు తీవ్రమైన గాయాలకు లేదా మరణానికి దారితీయవచ్చు. కొరింథీలోని క్రైస్తవులు యెడల పౌలు బాధ ఏమంటే ఒక క్లిష్టక్షణంలో వారు అజాగ్రత్తగా ఉందురేమో, అది ఆత్మీయ మరణానికి దారి తీస్తుంది అని ఆయన బాధ. ఆటగాళ్ళవలే క్రైస్తవులు ఎప్పుడు శత్రువులను ఎదుర్కొంటారు: అలాగే తృప్తిని కలిగివుంటారు. తనకున్న నైపుణ్యాన్ని నిర్లక్ష్యము చేయడమే వినాశనానికి దారితీస్తుంది. శోధన శక్తిని తక్కువ అంచనా వేయడమే అనేక మంది క్రైస్తవులను మరణము కంటె నీచమైన ముగింపునకు నడిపిస్తుంది.

*పాపక్షమాపణ యొక్క భరోసా.* పాపక్షమాపణకు యేసునందు విశ్వాసముంచుటలో క్రైస్తవులు బాగనే వుంటారు. మనము క్రీస్తులో బాప్తిస్మము పొందియున్నామని గుర్తుచేసుకొనుటలో నిశ్చయత కలుగుతుంది. మన పాపమునకు క్షమాపణ క్రైస్తవ జీవితానికి సంతోషాన్ని కలుగజేస్తుంది. పౌలు యొక్క తిరిగి హామీ ఇచ్చు ఈ మాటలు తన లేఖనాల్లో అక్కడక్కడ ఉన్నాయి. ఒక గుంపునకు చెందిన సహూదరులకు అతడు గుర్తుచేసాడ, "మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు; . . . మీరు బాప్తీస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వాసించుట ద్వారా ఆయనతో కూడా లేచితిరి" (కొలస్స. 2:10-12). ఇతర క్రైస్తవులకు అపొస్తలుడు యిలా వ్రాస్తున్నాడు, "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ. 3:27).

పశ్చాత్తాపపడే విశ్వాసి బాప్తిస్మము ద్వారా క్రీస్తును ధరించుకొని ప్రభువునకు లోబడినపుడు, దేవుడు ఆత్మీయంగా అతని లేదా ఆమెను మార్చును. దేవుని నుండి వేరై, నిరీక్షణ లేని ఒక పాపి నీటి బాప్తిస్మములోనికి వెళ్లి క్రీస్తు రక్తము చేత పరిశుద్ధుడగుతాడు. నీటిలో మునుగుట ద్వారా ఈ క్రొత్త క్రైస్తవుడు ఆయనవాడవుతాడు. నశించువాడు రక్షింపబడతాడు మృతుడు జీవిస్తాడు. బాప్తిస్మమందు ఒకడు క్రొత్తగా జన్మిస్తాడు. క్రీస్తుతో సమాధి చేయబడతాడు. ప్రాచీన పురుషుడు చనిపోయి నూతన పురుషుడు మరియొక జీవన విధానంలోకి అడుగుపెడతాడు. క్రైస్తవులు గొర్రెపిల్ల రక్తపు గొడుగు క్రింద నిలబడతారు. ఆనందోత్సవాలతో మనము పాడుదుము, "శక్తి, బలము, బలము . . . గొర్రెపిల్ల ప్రశస్త రక్తముతో బలము కలదు."[18] విశ్వాసి విమోచింపబడిన మరియు పాపక్షమాపణ పొందిన ప్రజలలో ఒకడనే నిరంతర నిశ్చయము బాప్తిస్మము యిస్తుంది.

ఇదంతయు పౌలుకు తెలుసు, కొరింథీలోని క్రైస్తవులకు తెలుసు. ఏదిఏమైనప్పటికీ, బాప్తిస్మములో క్రీస్తుతో మన ఐక్యత యొక్క పునఃనిశ్చియత జ్ఞాపకం గొప్ప ప్రమాదాన్ని కలిగివుందని కూడా పౌలుకు తెలుసు: తృప్తి భయపెడుతుంది. దేవుని చే ఏర్పరచండి విమోచింపబడిన కొందరు తమ పాత పాపజీవితాల వైపుకి తిరిగి దేవుని కృప నుండి వేరై

పోయినట్లు తమకు తామే తెలుసుకొందురు. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచినపుడు ఒక అర్థములో బాప్తిస్మం పొందారు. సముద్రము ద్వారా వారు దాటి పోయినపుడు మేఘము వారిపై వున్నపుడు వారు దేవుని సంరక్షణ క్రింద వున్నారు. దేవుడు వారిని విమోచించినాడు. క్రీస్తు రక్తము ద్వారా కొరింథీలోని క్రైస్తవులను కొన్నట్లుగా ఆయన వారిని కొన్నాడు. అరణ్యములో ఇశ్రాయేలీయులు పాపము చేసి దేవునికి కోపం పుట్టేలా చేసారు. కొరింథీయులు ఆలాగు చేయకుడదన్నదే అపొస్తలుని ప్రార్థన.

*ప్రభువు బల్ల యొక్క నిశ్చయత.* కొరింథీయులకు వ్రాసినవి ఎప్పుడైనా ఎక్కడైనా విమోచింపబడిన వారికి సంబంధించినవే. ప్రభువు భోజనమును ఆచారించడం ఆయనను జ్ఞాపకం చేసుకొవడం మాత్రమే కాదు. అది ఒక నిశ్చయము కూడా. ఆత్మసంబంధమైన ఆహారము తిని ఆత్మసంబంధమైన పాపమును త్రాగుట వలన క్రైస్తవులు ఒకరితోనొకరు మరియు క్రీస్తుతో సహవాసము కలిగియుందురు (10:16). బోధించుటకు చరిత్రను అదే పనిగా ఉపయోగిస్తూ, దేవుడు ఇశ్రాయేలీయులకు ఆత్మసంబంధమైన ఆహారమును పానమును అనుగ్రహించినాడని పౌలు కొరింథీయులకు గుర్తు చేసాడు. ఇది ప్రభువు భోజనం వంటిది కాదు. కాని నియమంలో అది అంత తేడా కలిగియుండలేదు. అపొస్తలుడు ఇలా వ్రాసాడు, “అందరు ఆత్మసంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది వారు త్రాగిరి. ఆ బండ క్రీస్తే” (10:3, 4). “క్రీస్తులో” ఉండుట బాప్తిస్మము మరియు ప్రభువు భోజనం కంటె ఎక్కువని పౌలుకు తెలుసు. ఈ చిహ్నములు ఆత్మీయ బలానికి ఎంత ప్రాముఖ్యమో, అవి భక్తికి ఊటలు లాంటివి, కాని వాటి హామీ కాదు.

---

సూచనలు

[1]Carl Holladay, *The First Letter of Paul to the Corinthians*, The Living Word Commentary (Abilene, Tex.: Abilene Christian University Press, 1979), 123. [2]David E. Garland, *1 Corinthians*, Baker Exegetical Commentary on the New Testament (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 456–57. [3]Ben Witherington III ఈ క్రింది విధంగా దీనిని వివరించాడు “సాదృశ్యనికి వెనుక వున్న ఆలోచన దేవుని ప్రవర్తన ఎన్నడూ మారనిది గనుక అవుతుంది దేవుడు చరిత్రలో విభిన్న కాలాలో సమాన రీతులలో పనిచేస్తున్నాడు ప్రాముఖ్యముగా వ్యక్తులను సంఘటనలను ముంగుర్తుగా యిస్తున్నారు రక్షణ చరిత్రలో యితర వ్యక్తులు సంఘటనలు అలాంటివే.” (Ben Witherington III, *Conflict and Community in Corinth: A Socio-Rhetorical Commentary on 1 and 2 Corinthians* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995], 217.) [4]ఆ సంఖ్య ఒక సమస్యను చూపుతుంది సంఖ్యాకాండము 25:9లోని రికార్డు 24,000 నశించినారని చెబుతుంది ఆ సంఖ్యను మరియు 1 కొరింథీయులకు 10:8 లోని దానిని కలిపి చూడాలని ప్రయత్నిస్తే అది అనేకమవుతుంది వాటిలో ఏది తృప్తికరంగా లేదు బయల్పడే యెహోవ వద్ద గల ప్రజలు పౌలు విషయములో ప్రస్తావించబడిన వారు కాదు ఒక ఇంజనీరు జాగ్రత్తగా ఒక అంగుళములోని వెయ్యిని ఒకని కొదువ కలిగిన కాని అది అనవసరము తరచుగా దూరము మైళ్ళు లేదా కిలో మీటర్లలో యివ్వబడింది బైబిలు ఖచ్చితమని మనము చెప్పవచ్చును బయాల్పెయోరు వద్ద

పడిపోయినవారు 23,000 లేదా 24,000. [5]Richard E. Oster, Jr., *1 Corinthians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 236–37. [6]Sirach 33:1 (NAB). ది అపోక్రిఫల్ బుక్ ఆఫ్ సిరాక్ కూడ ప్రసంగి వలె గుర్తించబడింది. [7]రోమా. 11:25; 12:16; 2 కొరింథీ. 11:19 చూడుము. 1 కొరింథీయులకు 4:10లో బుద్ధిమంతులు అదే గ్రీకు పదు అనువాదము చేయబడింది. [8]Garland, 478–79. [9]Baruch 4:7 (NAB). [10]Garland, 480.

[11]Wayne A. Meeks, *The First Urban Christians: The Social World of the Apostle Paul*, 2nd ed. (New Haven, Conn.: Yale University Press, 2003), 98. [12]పౌలు పట్టణంలో 1.5 సంవత్సరాలు గడిపినాడు (అపొ. 18:11). మరియొక సంవత్సరము మరియు రెండున్నర సంవత్సరములు యెరూషలేము అంతియొకయు (అపొ. 18:22) మరియు ఆసియా లోని పై ప్రదేశములు (19:1) ద్వారా అతడు తన ప్రయాణము తిరిగి ఎఫెసునకు రావాలసియుంది. ఎఫెసుకు విచ్చన తరువాత కొరింథులోని పరిస్థితులు అర్థము చేసుకొనుటకు అతనికి కొంత సమయం పట్టి యుండవచ్చును. అతడు 1 కొరింథీయులకు ముందు వారికి ఒక పత్రిక వ్రాసాడు (1 కొరింథీ. 15:11 చూడుము). [13]"చూచుకొనవలెను" (ζητέω, *zēteō*) అని అనువదించబడిన పదం చర్చనీయాంశం మరియు వివాదం. [14]Jerome Murphy-O'Connor, *St. Paul's Corinth: Texts and Archaeology*, 3rd rev. and exp. ed. (Collegeville, Minn.: Liturgical Press, 2002), 30. ఆధారాలు పరిశీలించిన తరువాత, గ్రీకు మాంసపు అంగడిలో అమ్మకానికి వచ్చే ప్రతిది విగ్రహారాధన ఆచారాలతో అపవిత్రమైనవి కావు అని Garland సమర్థించాడు (Garland, 491–92). [15]ఇతర వ్యాఖ్యాన కర్తలు R. C. H. Lenski వంటివారు ఎవరైనా అంటే మరోక సహోదరుడు కావచ్చు వాదించారు ఈ దృక్పదముతో సరియితే బలహీన బలవంతుడైన సహోదరునికి పరిస్థితి ఆలోచించవలసినద. (R. C. H. Lenski, *The Interpretation of St. Paul's First and Second Epistles to the Corinthians* [Minneapolis: Augsburg Publishing House, 1937], 421.) [16]εἰδωλόθυτον (*eidōlothuton*; 10:19) నుండి ἱερόθυτον (*hierothuton*; 10:28) పై ఆధారపడిన పౌలు స్పష్టమైన వ్యాఖ్యాన ముగింపులను తేవడం పొరపాటు అవుతుంది. అతడు పదాలను పర్యయాపదాలుగా ఉపయోగించినట్లు తెలుస్తుంది, మొదటిది విద్యావంతులైన అన్యులచే వ్యతిరేకంగా వ్యాఖ్యానించబడినట్లుగా ఉండకపోవచ్చును. [17]Tertullian *Apology* 40.2. [18]Lewis E. Jones, "There Is Power in the Blood," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).